# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 12 సంచిక : 55 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 1 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :55 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 1 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## శత్రువుల ఇంట్లోకి చొరబడి మరీ కొడతాం.. ప్రధాని మోదీ హెచ్చరిక

- సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ ప్రసంగం
- 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ శక్తి ఏంటో ప్రపంచానికి తెలిసిందన్న మోదీ
- గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను విస్మరించాయని విమర్శ
- దేశంలో నక్సలిజాన్ని చాలా వరకు నియంత్రించామని వెల్లడి
- చట్టవిరుద్ధ చొరబాటుదారులందరినీ ఏరివేస్తామని ప్రతిజ్ఞ

పెన్ పవర్ డెస్క్:శత్రువులకు భారత్ ఇచ్చే సమాధానం ఇప్పుడు చాలా స్పష్టంగా, బలంగా, ప్రపంచానికి కనిపించేలా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలమని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు."ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచమంతా చూసింది. ఈ రోజు పాకిస్థాన్‌కు, ఉగ్రవాద నిర్వాహకులకు భారత్ అసలైన శక్తి ఏంటో బాగా తెలుసు" అని ప్రధాని అన్నారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి, సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ప్రధాని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు. కేవలం బాహ్య శత్రువులకే

వివరాలు 2లో..



## కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- కుంచనపల్లిలో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి
- ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేశ్
- మంత్రికి బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నాయకులు, అధికారులు

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం కుంచనప ల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూ ర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు

వివరాలు 2లో..





'నారా వారి సారా' బయటపెట్టినందుకే కక్ష..

## ఏ టెస్టుకైనా సిద్ధం

- సీఎం చంద్రబాబు, లోకేశ్ పై జోగి రమేశ్ ఫైర్
- నారా వారి సారా వ్యవహారం బయటపెట్టినందుకే కక్ష సాధింపు అని మండిపాటు
- తనను బద్నాం చేసి వైసీపీని దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పై వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను 'నారా వారి సారా' వ్యవహారాన్ని బయటపెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని,

వివరాలు 2లో..

## అమరావతి పనుల్లో జాప్యం వద్దు... గడువులోగా పూర్తి చేయాల్సిందే

- అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టీకరణ
- రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన
- రాజధాని సుందరీకరణ, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తానని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో కచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజధానిలో చేపట్టిన భవన నిర్మాణాల పురోగతి, సుందరీకరణ పనులు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఏయే నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎంతమంది వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉన్నారు, నిర్మాణ సంస్థలు అవసరమైన మెషినరీ, మెటీరియల్‌ను సమకూర్చుకున్నాయా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి తానే స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పనుల్లో కొంత జాప్యం జరిగినా, రానున్న రోజుల్లో దానిని భర్తీ చేసేలా వేగం పెంచాలని సూచించారు. కొన్ని నిర్మాణ సంస్థలు ఇంకా పూర్తిస్థాయిలో వర్క్ ఫోర్స్, మెషినరీని కేటాయించలేదని, అలాంటి సంస్థలు తమ పనితీరును వెంటనే మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు

వివరాలు 2లో..

## డీప్‌ఫేక్‌పై ఆందోళన వ్యక్తం చేసిన చిరంజీవి

- డీప్‌ఫేక్ టెక్నాలజీ పెద్ద గొడ్డలిపెట్టు అన్న చిరంజీవి
- తాను కూడా డీప్‌ఫేక్ బాధితుడినేనని వెల్లడి
- ఫిర్యాదు చేయగానే తెలంగాణ పోలీసులు వేగంగా స్పందించారని కితాబు



పెన్ పవర్ డెస్క్: డీప్‌ఫేక్ టెక్నాలజీ సమాజానికి ఒక పెద్ద గొడ్డలిపెట్టుగా మారుతోందని మెగాస్టార్ చిరంజీవి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాను కూడా డీప్‌ఫేక్ బారిన పడ్డానని, కొందరు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలు సృష్టించారని ఆయన వెల్లడించారు. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక చట్టాలు

వివరాలు 2లో..

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

- ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం
- పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు
- రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి



పెన్ పవర్ డెస్క్:అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## ఆయుర్వేద దగ్గు మందుతో 5 నెలల చిన్నారి మృతి

- మధ్యప్రదేశ్‌లో కలకలం
- ఆయుర్వేద సిరప్ వాడిన కొద్ది గంటల్లోనే విషమించిన ఆరోగ్యం
- సంబంధిత మెడికల్ షాపును సీల్ చేసిన అధికారులు
- సిరప్ నమూనాలను ల్యాబ్‌కు పంపిన ఆరోగ్య శాఖ
- ఇటీవలే 24 మంది చిన్నారులు మరణించిన ఘటన మరవకముందే ఈ దారుణం
- చిన్నారుల మందుల అమ్మకాలపై మరోసారి భద్రతా ప్రశ్నలు



వివరాలు 2లో..

## ప్రధాని మోదీ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు

- తమిళనాడులో బీహారీ కార్మికులను డీఎంకే వేధిస్తోందన్న మోదీ
- ప్రధాని వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన సీఎం స్టాలిన్
- రాష్ట్రాల మధ్య విరోధం సృష్టించే చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం బీహార్ వలస కార్మికులను వేధిస్తోందంటూ ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

వివరాలు 2లో..



## ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం

- ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇటీవల నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు
- కొనసాగించేందుకు అంగీకరించిన యాజమాన్యాలు
- ప్రభుత్వంతో జరిగిన చర్చలు విజయవంతం
- బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన సర్కార్
- కొద్దిరోజులుగా తీవ్ర ఇబ్బందులు పడిన రోగులు




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రోగులకు ఊరటనిచ్చే వార్త. కొద్దిరోజులుగా ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. పెండింగ్ బకాయిల విడుదల విషయమై ప్రభుత్వానికి, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు మధ్య నెలకొన్న వివాదం పరిష్కారమైంది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో సేవలను కొనసాగించేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి.గత కొంతకాలంగా తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు

వివరాలు 2లో..

## నారా భువనేశ్వరికి రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు... నేడు లండన్ వెళుతున్న సీఎం చంద్రబాబు

- అర్ధాంగితో కలిసి సీఎం చంద్రబాబు యూకే పర్యటన
- నారా భువనేశ్వరికి రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు
- డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్, గోల్డెన్ పీకాక్ అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి
- నవంబర్ 4న లండన్‌లో అవార్డుల ప్రదానోత్సవం
- పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి
- నవంబర్ 6న తిరిగి రానున్న చంద్రబాబు దంపతులు



వివరాలు 2లో..

## వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

### భౌతికంగా హాజరుకావాల్సిందేనని ఆదేశం



- నవంబర్ 3న భౌతికంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు
- వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న విజ్ఞప్తి తిరస్కరణ
- కోర్టు ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదన్న ధర్మాసనం
- కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర అసహనం
- పశ్చిమ బెంగాల్, తెలంగాణ సీఎస్‌లకు మాత్రం మినహాయింపు

వివరాలు 2లో..

# ‘నారా వారి సారా’ బయటపెట్టినందుకే కక్ష.. ఏ టెస్టుకైనా సిద్ధం

- మొదటి పేజి తరువాయి

తనను ఓ కేసులో ఇరికించి పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.

జోగి రమేశ్ మాట్లాడుతూ, “రాష్ట్రంలో నారా వారి సారా దందాను ఇబ్రహీంపట్నం కేంద్రానికి వెళ్లి మరీ ప్రజల ముందు ఉంచాను. అప్పటి నుంచే నాపై కుట్రలు మొదలుపెట్టారు. ఈ అంశాన్ని రాజకీయంగా పక్కదారి పట్టించేందుకే నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. చంద్రబాబు, లోకేశ్ నన్ను బద్నాం చేసి, వైసీపీని డ్యామేజ్ చేయాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు” అని విమర్శించారు.

ఈ క్రమంలో తాను ఏ విచారణకైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. “లై డిటెక్టర్ టెస్టుకు, సీబీఐ విచారణకు, చివరికి నార్కో టెస్టుకైనా నేను సిద్ధం. తిరుమల వెంకన్న సన్నిధిలో ప్రమాణం చేస్తానని చెప్పాను. విజయవాడ దుర్గమ్మ వద్ద నా కుటుంబంతో సహా ప్రమాణం చేశాను. అయినా ఎవరూ స్పందించడం లేదు” అని జోగి రమేశ్ తెలిపారు. చంద్రబాబు తన హృదయాన్ని, వ్యక్తిత్వాన్ని గాయపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేసు రిమాండ్ రిపోర్ట్‌లో తన పేరు లేనప్పటికీ, ఫేక్ వాట్సాప్ చాట్‌లు, వీడియోలను సృష్టించి తనపై బురద జల్లుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశానని తెలిపారు.

తనకు జనార్ధన్ అనే వ్యక్తితో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. “ఏ తప్పు చేయని జోగి రమేశ్ మీకు దొరికాడా? చంద్రబాబు, లోకేశ్ ఎల్లకాలం అధికారంలో ఉండరు. ఏదో ఒకరోజు చట్టం ముందు సమాధానం చెప్పాల్సి వస్తుంది” అని హెచ్చరించారు. ఈ కేసులో సిట్ అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాయతీగా విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎడిటర్ వ్యూ

# మన ఎమ్మెల్సీలు ఏం చేస్తున్నారు..

# జగన్ ఆరా.. రీజనిన్ ఇదే...!

ఇప్పటి వరకు లేని విధంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తాజాగా ఎమ్మెల్సీల గురించి ఆరా తీసి నట్టు తెలిసింది. “మనోళ్లు ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు?” అని కీలక మాజీ సలహాదారు ను అడిగి తెలుసుకున్నట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందింది. అంతేకాదు.. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పనితీరును కూడా తెలుసుకున్నట్టు తెలిసింది. వారు ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు ? అనే విషయాలపై కీలక నేత నుంచి సమాచారం తెప్పించుకున్నారని అంటున్నారు.

**ఎందుకు..?**

నిజానికి ఇప్పటి వరకు ఎమ్మెల్యేల గురించి మాత్రమే జగన్ అడపా దడపా ప్రశ్నించేవారు. అంతకు మించి ఎమ్మెల్సీలపై ఆయన ఎప్పుడు దృష్టి పెట్టింది లేదు. వారు ఎక్కడున్నా.. ఏం చేస్తున్నా కూడా.. పెద్దగా స్పందించేవారు కాదు. ఈ క్రమంలోనే పలువురు ఎమ్మెల్సీలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కొందరు అధికార పార్టీ టీడీపీలో చేరగా.. మరికొందరు ఇతర పార్టీలో చేరారు. అయినప్పటికీ.. జగన్ వారి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. కనీసం వారికి సంబంధించి అంశాలపై ఎప్పుడూ మాట్లాడలేదు. కానీ. తొలిసారి.. ఎమ్మెల్సీల విషయాన్ని జగన్ ప్రస్తావించడం.. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీలు ఏం చేస్తున్నారంటూ.. ఆరా తీయడం వంటివి ఆసక్తిగా మారింది. దీనికి ప్రధాన కారణం.. మండలిలో వైసీపీ బలాన్ని తగ్గించే విధంగా రాజకీయ వ్యూహాలు తెరమీదికి వస్తున్నాయని కొన్నాళ్లుగా చర్చ సాగుతోంది. వైసీపీ ప్రస్తుతం మండలిలో పైచేయిగా ఉంది. ప్రభుత్వానికి ఇక్కడే ఇబ్బంది వస్తున్న విషయం తెలిసిందే. టీడీపీ నేత చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే బిల్లుకు కూడా ఇక్కడే అడ్డుకట్ట పడింది. అలానే.. ఇతర అంశాలపై కూడా వైసీపీ ఇక్కడే పోరాటం చేస్తోంది. దీంతో భవిష్యత్తులో తీసుకువచ్చే పలు బిల్లులకు వైసీపీ అడ్డు కట్ట వేయకుండా.. మండలిలో పైచేయి సాధించాలన్నది టీడీపీ వ్యూహం. రాజకీయంగా ఇలాంటివి కామనే. అయితే.. ప్రస్తుతం అసెంబ్లీలో ఎలానూ బలం లేనందున.. మండలిలో కూడా బలం పోతే.. ఇక, వైసీపీకి గుర్తింపు పెద్దగా ఉండదు. ఈ నేపథ్యంలోనే.. జగన్.. తమ ఎమ్మెల్సీల విషయాన్ని ఆరా తీశారని.. తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. అయితే.. పార్టీ నుంచి బయటకు వచ్చే వారిని ఆపని సంస్కృతి కొనసాగుతున్న వైసీపీలో ఇప్పుడు ఇలా చర్చించడం.. ఆరా తీయడం ఆసక్తిగా మారింది.

# ఆయుర్వేద దగ్గు మందుతో 5 నెలల చిన్నారి మృతి

మధ్యప్రదేశ్‌లో దగ్గు మందుల మరణాల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇటీవల నకిలీ సిరప్‌లతో 24 మంది చిన్నారులు మరణించిన ఘటన మరవకముందే, ఇప్పుడు ఓ ఆయుర్వేద దగ్గు మందు 5 నెలల శిశువు ప్రాణాలను బలిగొంది. చింధ్వాడా జిల్లాలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. అధికారులు వెంటనే స్పందించి, మందు అమ్మిన దుకాణాన్ని మూసివేశారు.

**అసలేం జరిగింది?**

చింధ్వాడా జిల్లా బిచ్వా గ్రామానికి చెందిన సందీప్ మినోట్ కుమార్తె 5 నెలల రూహీకి దగ్గు, జలుబు చేసింది. దీంతో వారు అక్టోబర్ 27న స్థానికంగా ఉన్న ఆక్సిజన్ మెడికల్ స్టోర్‌లో ఓ ఆయుర్వేద దగ్గు సిరప్‌ను కొనుగోలు చేశారు. దుకాణదారుడి సలహా మేరకు పాపకు ఆ మందు పట్టించారు. అయితే, కొద్ది గంటల్లోనే చిన్నారి ఆరోగ్యం విషమించింది. “పాపకు శ్వాస ఆడలేదు, వెంటనే ఊపిరి ఆగిపోయింది” అని తండ్రి సందీప్ కన్నీటిపర్యంతమయ్యారు.వెంటనే పాపను స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా, తెల్లవారుజామున 4:30 గంటలకు శిశువు అప్పటికే మరణించిందని వైద్యులు ధృవీకరించారు.

**అధికారుల చర్యలు**

ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. సిరప్ అమ్మిన మెడికల్ స్టోర్‌ను సీల్ చేసి, మిగిలిన స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. సిరప్ నమూనాలను పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ల్యాబొరేటరీకి పంపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బిచ్వా పోలీసులు కేసు నమోదు చేశారు. “జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నేతృత్వంలో దర్యాప్తు జరుగుతోంది. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చాకే మరణానికి కచ్చితమైన కారణం తెలుస్తుంది” అని జిల్లా కలెక్టర్ హరేంద్ర నారాయణ్ తెలిపారు.ఏడాది లోపు పిల్లలకు వైద్యుని సిఫార్సు లేకుండా దగ్గు మందులు అమ్మకూడదన్న నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం కింద ఈ కేసును విచారిస్తున్నారు.

**వీడని విషాదాలు**

కొన్ని వారాల క్రితమే బేతూల్, చింధ్వాడా జిల్లాల్లో ‘కోల్డ్రిఫ్’ అనే నకిలీ దగ్గు మందు కారణంగా 24 మంది చిన్నారులు మరణించారు. ఇప్పుడు ఆయుర్వేద సిరప్ సైతం అనుమానాల నీడలోకి రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మధ్యప్రదేశ్‌లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ఘటనలు దేశంలో ఔషధాల నాణ్యత, నియంత్రణ వ్యవస్థలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

# వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

వీధి కుక్కల నియంత్రణ కేసులో పలు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల (సీఎస్‌లు) తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పాటించని సీఎస్‌లు నవంబర్ 3న జరిగే విచారణకు భౌతికంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సదరు సీఎస్‌లను వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలని కోరారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. “కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయమని మేము ఆదేశిస్తే, వాళ్లు నిద్రపోతున్నారు. కోర్టు ఆదేశాల పట్ల ఏమాత్రం గౌరవం లేదు. సరే, అయితే వాళ్లనే రానివ్వండి” అని జస్టిస్ విక్రమ్ నాథ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.వీధి కుక్కల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల మేరకు కంప్లయన్స్ అఫిడవిట్లు దాఖలు చేయనందున, పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాల సీఎస్‌లు నవంబర్ 3న తమ ముందు హాజరు కావాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 27న ఆదేశించిన విషయం తెలిసిందే.

ఆగస్టు 22న సుప్రీంకోర్టు ఈ కేసు పరిధిని ఢిల్లీ-ఎన్‌సీఆర్ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలుకు అవసరమైన వనరుల (డాగ్ పౌండ్స్, పశు వైద్యులు, కుక్కలను పట్టే సిబ్బంది, వాహనాలు, బోనులు) పూర్తి గణాంకాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల

మున్సిపల్ అధికారులను ఆదేశించింది. ఏబీసీ నిబంధనలు దేశమంతటా ఒకేలా వర్తిస్తాయని పేర్కొంటూ రాష్ట్రాలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చింది. ఢిల్లీలో వీధి కుక్కల కాటు వల్ల చిన్నారులు రేబిస్ బారిన పడుతున్నారంటూ వచ్చిన మీడియా కథనాల ఆధారంగా సుప్రీంకోర్టు జూలై 28న ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరుపుతోంది.

# నారా భువనేశ్వరికి రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు...

# నేడు లండన్ వెళుతున్న సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిగత పర్యటన నిమిత్తం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) వెళ్లనున్నారు. తన అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరితో కలిసి ఆయన శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరనున్నారు. ఈ పర్యటనలో భాగంగా లండన్‌లో జరిగే కార్యక్రమంలో నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకోనున్నారు.నవంబర్ 4న లండన్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (%×ూణ%) సంస్థ ఓ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ వేదికపై నారా భువనేశ్వరి రెండు కీలక పురస్కారాలను స్వీకరించనున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవ, సామాజిక సాధికారతకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆమెను ‘డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025’ అవార్డుకు ఎంపిక చేశారు. అలాగే, ‘ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్’ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు లభించిన ‘గోల్డెన్ పీకాక్’ అవార్డును కూడా ఎండీ హోదాలో ఆమె అందుకోనున్నారు.గతంలో ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, పారిశ్రామికవేత్తలు గోపీచంద్ హిందూజా, రాజశ్రీ బిర్లా, దిలీప్ సంఘ్వీ, దుబాయ్ ఎలక్ట్రిసిటీ, వాటర్ అథారిటీ ఎండీ సయీద్ మహ్మద్, హీరో ఎంటర్‌ప్రైజెస్, గోయెంకా గ్రూప్ సంస్థల చైర్మన్ సంజీవ్ గోయెంకా వంటి దిగ్గజ వ్యక్తులు వంటి ప్రముఖులు అందుకున్నారు. ఇప్పుడు ఆ గౌరవం భువనేశ్వరికి దక్కడం విశేషం.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో కూడా సమావేశం కానున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానించనున్నారు. తమ పర్యటనను ముగించుకుని చంద్రబాబు దంపతులు నవంబర్ 6న తిరిగి రాష్ట్రానికి రానున్నారు.

# డీప్‌ఫేక్‌పై ఆందోళన వ్యక్తం చేసిన చిరంజీవి

- మొదటి పేజి తరువాయి

తీసుకురావాలని, లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా తెలంగాణ పోలీసులు ఈరోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో ‘రన్ ఫర్ యూనిటీ’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనర్‌తో కలిసి 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, డీప్‌ఫేక్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.“డీప్‌ఫేక్ అనేది చాలా ప్రమాదకరమైనది. నా ఫొటోలను మార్ఫింగ్ చేసిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనార్ ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసును సీపీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉంది. ప్రజలకు వారు అండగా నిలుస్తున్నారు” అని చిరంజీవి తెలిపారు.

పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని, అయితే దానితో పాటు వచ్చే ముప్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ధైర్యంగా పోలీసులను ఆశ్రయించండి. ప్రభుత్వాలు ఈ సమస్యపై దృష్టి సారించి కఠినమైన చట్టాలు రూపొందించాలి” అని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతకుముందు

మాట్లాడుతూ, 560 సంస్థానాలను ఏకం చేసి దేశానికి ‘వన్ నేషన్’ అనే గొప్ప వరాన్ని అందించిన మహనీయుడు సర్దార్ పటేల్ అని చిరంజీవి కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, దార్శనికత అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధాని మోదీ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

ప్రధాని తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారంటూ ఘాటుగా బదులిచ్చారు.

బీహార్‌లో జరిగిన ఓ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులో పనిచేస్తున్న బీహారీ కార్మికులను డీఎంకే ప్రభుత్వం అవమానిస్తోందని, వారిపై వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ప్రధాని వ్యాఖ్యలను ఖండిస్తూ సీఎం స్టాలిన్ ‘ఎక్స్’ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు.“ఒక తమిళుడిగా ప్రధాని మోదీని నేను వినయంగా కోరుతున్నాను. ఆయన దేశ ప్రజలందరికీ ప్రధాని అనే గౌరవప్రదమైన స్థానంలో ఉన్నారనే విషయాన్ని తరచుగా మర్చిపోతున్నారేమో అని బాధగా ఉంది. ఇలాంటి ప్రకటనలతో తన పదవికి ఉన్న గౌరవాన్ని కోల్పోవద్దు” అని స్టాలిన్ పేర్కొన్నారు. బీజేపీ సభ్యులు కేవలం ఎన్నికల రాజకీయాల కోసం ఒడిశా, బీహార్ అంటూ తమిళులపై తమ ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారని, ఒక ముఖ్యమంత్రిగా ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

హిందువులు, ముస్లింల మధ్య శత్రుత్వం పెంచినట్లే, ఇప్పుడు తమిళులు, బీహార్ ప్రజల మధ్య విరోధం సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని స్టాలిన్ విమర్శించారు. “ఇటువంటి చిల్లర రాజకీయ పద్ధతులు మానుకుని, దయచేసి దేశ సంక్షేమంపై దృష్టి పెట్టండి” అని ప్రధానికి, బీజేపీ నేతలకు ఆయన హితవు పలికారు. ప్రధాని వ్యాఖ్యలతో దక్షిణాది రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి

# అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# అమరావతి పనుల్లో జాప్యం వద్దు... గడువులోగా పూర్తి చేయాల్సిందే

- మొదటి పేజి తరువాయి

తలెత్తకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

**రైతులకు ఇబ్బందులు రానీయొద్దు**

రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇంకా 2,471 మంది రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, కొన్ని సాంకేతిక, రైతుల వ్యక్తిగత కారణాల వల్ల ఇవి పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే తాను రాజధాని రైతులతో సమావేశమవుతానని చంద్రబాబు తెలిపారు. నిర్మాణాలతో పాటు రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. అమరావతికి ‘వరల్డ్ క్లాస్ సిటీ’ లుక్ రావాలంటే ఆకాశహర్మ్యాలు (హైరైజ్ బిల్డింగులు) అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# శత్రువుల ఇంట్లోకి చొరబడి మరీ కొడతాం.. ప్రధాని మోదీ హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

కాకుండా నక్సలిజం, చొరబాట్లు వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా తమ ప్రభుత్వానికి పటేల్ ఆదర్శాలే మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు.“2014కు ముందు దేశంలోని అనేక ప్రాంతాల్లో నక్సలైట్లు సమాంతర పాలన సాగించారు. పాఠశాలలు, ఆసుపత్రులను పేల్చివేస్తుంటే, నాటి ప్రభుత్వాలు నిస్సహాయంగా చూశాయి. మేము అర్బన్ నక్సల్స్‌పై కఠినంగా వ్యవహరించాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. గతంలో 125 జిల్లాల్లో ఉన్న నక్సల్స్ ప్రభావం ఇప్పుడు కేవలం 11 జిల్లాలకే పరిమితమైంది” అని మోదీ వివరించారు.

చొరబాట్లు దేశ ఐక్యతకు పెను ముప్పుగా పరిణమించాయని ప్రధాని హెచ్చరించారు. “గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను పణంగా పెట్టాయి. దేశం బలహీనపడినా చొరబాటుదారుల కోసం పోరాడేవారు పట్టించుకోరు. కానీ దేశ భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడితే ప్రతి పౌరుడూ ప్రమాదంలో పడినట్లే. అందుకే, చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ప్రతి చొరబాటుదారుడిని దేశం నుంచి తొలగించాలని మనం సంకల్పించుకోవాలి” అని ఆయన పిలుపునిచ్చారు.భిన్నత్వంలో ఏకత్వం అనే పటేల్ సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు. “ఐక్య భారతదేశంలో విభిన్న ఆలోచనలను గౌరవించాలి. అభిప్రాయ భేదాలు ఉండొచ్చు, కానీ హృదయాల్లో భేదాలు ఉండకూడదు” అని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 182 మీటర్ల ఎత్తైన పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, హాజరైన వారితో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. 2014 నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.

# ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం

- మొదటి పేజి తరువాయి

నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఎన్టీఆర్ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో వైద్యం అందక అనేకమంది అవస్థలు పడ్డారు.ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ప్రభుత్వం, ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను, డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన ప్రైవేటు ఆసుపత్రులు, ఎన్టీఆర్ వైద్య సేవలను పునరుద్ధరించడానికి అంగీకరించాయి. దీంతో రోగులు యథావిధిగా ఈ సేవలను వినియోగించుకునేందుకు మార్గం సుగమమైంది.

# కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- మొదటి పేజి తరువాయి

గ్రామ స్థులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాణసంచా మోతలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంత్రి లోకేశ్ ఆలయ పునఃనిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసిన ఆయన, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత ధాన్యాదివాసంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులతో కలిసి ఫోటోలు దిగారు.ఈ శంకుస్థాపన మహోత్సవంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుఫాన్ వెలిసింది రైతుల కన్నీరు మిగిలింది...!

రైతుల్ని కూటమీ ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుంది ఏఎంసీ వైస్ ఛైర్పర్సన్ కంబిడి జ్ఞాన ప్రకాష్.



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 31** అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు నియోజకవర్గం హుకుంపేట మండలం ముంథా తుఫాన్ కారణంగా ఈత గొప్ప కోడిలి గ్రామాలలో రాగులు సాములు వంటి పంటలను రైతులు తీవ్రంగా నష్టపోయినా రైతులను పరామర్శించిన ఏఎంసి వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్. రైతులతో మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్క రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన అన్నారు అంతేకాకుండా పంట నష్టం వివరాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాను అని అయన అన్నారు నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందేలా తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు వైస్ సర్పంచ్ కె రాంబాబు వార్డ్ నెంబర్ లోవరాజు పేసా ఉపాధ్యక్షులు కూడా బాలవర్ధిరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## మోంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం.





**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 31 పెన్ పవర్.** మండలంలో గొయ్యిపాక పంచాయతీ టంకు గ్రామంలో మోంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం సహకారంతో కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే%ఙ% ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ ఎం.శేఖర్, మరియు మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,కూటమి నాయకులు బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ మాట్లాడుతూ. తుఫాను కారణంగా ఇల్లు కూలిపోవడం చాలా బాధాకరమని బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే ఆదుకోవడంలో ముందుండేది ఒక్క కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమవుతుందని ఎంతటి విపత్తు వచ్చినా సరే తట్టుకునే శక్తి సామర్థ్యం ఈ కూటమి నాయకులకు మాత్రమే సాధ్యమని అన్నారు.తుఫాన్ సమయంలో అధికారులయితేనేమి కూటమి నాయకులయితేనేమి ఎంతో బాధ్యతగా విధులు నిర్వహించారని వారి సేవలను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే,మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి అభినందించారని ఆయన ప్రశంసాలు పలికారు.బిజెపి జిల్లా అధ్యక్షులు సింహాచలం మాట్లాడుతూ ముందుగా మన గిరిజన బిడ్డ కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కు మనందరం రుణపడి ఉంటామని,ఎందుకంటే నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తన కష్టంలా భావించుని పనిచేస్తారని.తుఫాన్ బారిన పడ్డ కుటుంబాల గురించి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ఇంత త్వరగా ఆర్థిక సహాయం చేయడం అనేది చాలా సంతోషకరమని అన్నారు.నియోజకవర్గంలో ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయక నిధి.ఆర్థిక సహాయం కూడా అందించారని కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర లోనే అనేక గ్రామాలకు రహదారులు మంచినీటి సౌకర్యాలు కల్పిస్తు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అలాంటి వ్యక్తి మన గిరిజన బిడ్డ అవడం మన మనందరి అదృష్టం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గోయపాక సర్పంచ్,కే లక్ష్మి,కూటమి నాయకులు సుందర్రావు,రమేష్, శరత్,అనీష్,ప్రభాకర్ రావు,సంబమూర్తి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి






- సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి
- పిజిఆర్ఎస్ కు 135 అర్జీలు
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,పెన్ పవర్, అక్టోబర్ 31 :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 135 వినతులు వచ్చాయి.

ముందుగా సర్దార్ వల్లబాబాయ్ పటేల్ 150వ జయంత్యుత్సవం సందర్భంగా అయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐ టి డి ఏ పి ఒ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, పాడేరు ఇంచార్జ్ ఆర్ డి వో ఎస్. వి. ఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు.

అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనశీయిఎ.ఖజూ.ౠశీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని

పెదబయలు మండలం బొంగరం పంచాయతీ దోసలబంద గ్రామస్తులు గిరిజన విద్యార్థి సంఘ నాయకులు బి. మాధవరావు , వి. సూరి పడాల్ , వి. సత్తిబాబు గ్రామంలో స్కూల్ నిర్మాణం , గ్రామానికి నీటి సౌకర్యం కల్పించుట, రహదారుల నిర్మాణం గురించి అర్జీ పెట్టారు .

దుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ లివిలిపుట్టు గ్రామం ఎస్. గణేష్, టి. కొండబాబు , జి. అప్పలస్వామి గ్రామంలో స్కూల్ భవనం పూర్తి నిర్మాణం చేపట్టమని దరఖాస్తు చేసియున్నారు .

హుకుంపేట మండలం ఓల్డా పంచాయితీ పోసలగరువు గ్రామస్తుడు పీసా కమిటీ కార్యదర్శి బి. బొంజుబాబు చెక్ డ్యామ్ ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయమని అర్జీ పెట్టారు .

కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయితీ గుడ్లవల్లి గ్రామం ఎన్. పెద్దబ్బాయి, ఎన్. వెంకటరావు , కె. రాజబాబు నూతన అంగన్వాడీ భవన నిర్మాణం మంజూరు చేయమని అర్జీ పెట్టారు.

చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయితీ బౌర్తి గ్రామస్తులు ఎస్. నాగేశ్వరరావు, ఎన్. స్వామి , కె. బాబ్జీ గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కరెంట్ సప్లై చేయుట గురించి ధరఖాస్తు చేసియున్నారు.

జి. మాడుగుల మండలం పాలమామిడి పంచాయితీ పాలమామిడి గ్రామం పి. భాస్కర రావు, కె. భద్రా , పి. అంజిబాబు గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణం గురించి ధరఖాస్తు చేసారు.

దుంబ్రిగుడ మండలం కతలంగి పంచాయితీ పరిశీల గ్రామం ఓ .సుబ్బారావు సర్పంచ్ , గ్రామంలో కల్వర్టులు , ఇల్లు నిర్మాణాలు , రోడ్ల మరమ్మత్తులు , చెక్ డ్యామ్ ల నిర్మాణాల గురించి అర్జీ పెట్టారు .

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి. పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వి రమణా రావు , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. ప్రసాద్, ఐ టి డి ఏ పాడేరు పరిపాలనా అధికారిణి హేమలత, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ జి.ఎన్. ప్రసాద్ పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# దేశ విదేశాల నుంచి 3 వేలమంది

# డెలిగేట్లు విశాఖకు ప్రతిష్టాత్మక వేడుక






ప్రపంచ భాగస్వామ్య సదస్సు కలెక్టర్ హరేందిర ప్రసాద్ సమీక్ష

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 31 :** వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో భాగంగా నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రపంచ భాగస్వా మ్య సదస్సు విజయవంతంగా నిర్వహించేందు కు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహిం చారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్వహించనున్న ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి సుమారు మూడు వేల మంది అతిథు లు, రాయబారులు, కాన్సులేట్ అధికారులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాజకీయ, వ్యాపార ప్రముఖులు హాజరుకానున్నారని కలెక్టర్ వెల్ల డించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి, సదస్సును అత్యున్నత స్థాయిలో విజయవంతం చేయాలని ఆయన సూచించా రు.అతిథులకు విశాఖ ఆతిథ్య స్ఫూర్తి “ఓ మధురానుభూతి”గా నిలవాలి కలెక్టర్ మాట్లా డుతూ, సదస్సుకు విచ్చేసే ప్రతి అతిథి “హ్యాపీగా ఫీల్” అయ్యేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని, సాంప్రదాయ కళారూపాల ద్వారా అతిథులకు స్వాగతం పలకాలని సూచించారు. నగర సుందరీకరణకు ప్రాధాన్యం ఇచ్చి, పచ్చని మొక్కలు, హార్టీకల్చర్ అలంకరణతో వేదిక పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.అతిథులకు టూరిస్ట్ మాన్యువల్స్, కాఫీ టేబుల్ బుక్స్ అందజేయాలని, స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించాలని సూచించారు. ప్రతి అతిథి మన నగర ఆతిథ్యా న్ని చిరకాలం గుర్తుంచుకునేలా చూడాలి,” అని ఆయన పేర్కొన్నారు.రిజిస్ట్రేషన్, పాసుల జారీ, వసతి సాంకేతికతతో సజావుగా,సదస్సు రెండు రోజుల పాటు జరగనుండగా, డెలిగేట్ రిజిస్ట్రేష న్, పాస్‌లు, కిట్ల పంపిణీ వంటి ప్రక్రియలు సాంకే తికత ఆధారంగా సజావుగా సాగాలన్నారు.

మూడు వేల మంది రాకపోకలు, వసతి, భోజన, తాగునీరు, టాయిలెట్ వసతులు సమగ్ర ప్రణా ళికతో నిర్వహించాలని ఆదేశించారు.ప్రధాన వేదిక, రాకపోకలపై ప్రత్యేక దృష్టి ఏ.యూ ఇంజ నీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాన వేదిక సిద్ధ మవుతుందని, అక్కడే సదస్సు జరుగుతుంద ని కలెక్టర్ తెలిపారు.పీఎం, సీఎం, ఉప రాష్ట్ర పతి వంటి అగ్రనేతల హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం హెలిప్యాడ్లు సిద్ధం చేయాలని, గ్రీన్‌రూ మ్‌లు, మీటింగ్ రూమ్‌లు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు.రాకపోకల సౌకర్యం, పార్కింగ్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్, ఫైర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని పేర్కొన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అన్ని విభాగాల సమన్వయానికి కేంద్రంగా ఉపయోగించనున్నట్లు తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా జరగబోయే ఈ భాగస్వామ్య సదస్సు ద్వారా విశాఖ ప్రతిష్ట మరింత పెరగా లి, అని కలెక్టర్ హరేందిర ప్రసాద్ అన్నారు.

# రైన్ కోట్లు గ్లౌజ్జులు

# పనిముట్లు ఎక్కడ ?





మీ ఆరోగ్యాని కాపాడుకోవాలి పారిశుద్ధ్య కార్మికుల క్షేమాన్ని కోరిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

అధికారులు అడగడం మామూలే ఆచరణలో శూన్యం.ఎండ వాన చలి గాలులకు రక్షణ లేదు

తుప్పుపట్టి అతుకులతో కదలని తోపుడు బండ్లు విరిగిన బిన్లు తప్పని స్థితిలో విధి నిర్వహణ

**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 31:** పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ వర్షంలో విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎందుకు రైన్ కోట్లు,గ్లౌజులు వేసుకోలేదని రైన్ కోట్లు, గ్లౌజులు ఇతర పనిముట్లు సరఫరా జరగలేదా అని కమిషనర్ ఆరా తీయగా, రైన్ కోట్లు,గ్లౌజులు అన్ని అందాయని,ఇకపై అన్ని జాగ్రత్తలతో విధులకు హాజరవుతామని కమిషనర్ కు పారిశుద్ధ్య కార్మికులు తెలిపారు.ఆరోగ్యమే ప్రాధాన్యంగా మొదట మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అందుకు ప్రభుత్వం అందించిన యూనిఫారంలు, పనిముట్లు,ఇతర వ్యక్తిగత రక్షణ పరికరాలు తో జాగ్రత్తలు పాటిస్తూ తప్పనిసరిగా విధులు నిర్వహించాలని పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ సూచించారు. వర్షాలు విరివిగా పడుతున్నందున కాలువలలో వ్యర్థాలు చేరకుండా ఎప్పటికప్పుడు కాలువలలోని వ్యర్థాలను తొలగించాలని కమిషనర్ కార్మికులను ఆదేశించారు .



# అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డుర్పాటుచేయాలి.

- అమర్ - ఏఐటీయూసీ జిల్లా కో కన్వీనర్
- అంబేద్కర్ కూడలి వద్ద జెండా ఆవిష్కరణ చేసిన యూనియన్ నాయకులు - హరి



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 31:** ఏఐటీయూసీ అల్లూరి జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఏఐటీయూసీ106వ వ్యవస్థాపక దినోత్సవం పాడేరు లో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఏఐటీయూసీ జెండాను అల్లూరి జిల్లా ఆటో డ్రైవర్ మరియు వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు హరి పతాక ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో.కన్వీనర్ అమర్ పాల్గొని మాట్లాడుతూ ఏఐటీయూసీ దేశం లో 105 సంవత్సరాల పోరాట చరిత్ర ఉన్న ఏకైక కార్మిక జెండా ఏఐటీయూసీ అని,స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొని నేటి వరకు పీడిత ప్రజల పట్ల అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూనే ఉందని అన్నారు.బీజేపీ అధికారం లోకి వచ్చాక లేబర్ చట్టాల్లో మార్పులు తెచ్చిందని,

4 లేబర్ కోడ్లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని,కాంట్రాక్ట్ కార్మికులు,పెట్రోల్ బంక్ లలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000/- రూపాయిలు నిర్ణయించి అమలు చేయాలని,అలానే వేతనాలు సకాలం లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలన్నారు.అలానే వైద్య విభాగం లో పనిచేస్తూ వైద్య సిబ్బందికి ఇన్సెంటివ్స్ నేటికి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే వారికి ఇన్సెంటివ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం

అల్లూరి జిల్లా ఆటో డ్రైవర్స్ %ఎ% వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు హరి మాట్లాడుతూ ఆటో కార్మికులు %ూఖీ, జుూ×% తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అల్లూరి జిల్లా లో మరియు ముఖ్యంగా పాడేరు లో ఉన్న ఆటో స్టాండ్ లలో ఆటోలుకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే వాహనమిత్ర పథకం 2 వ విడుత అములు చేసి అర్హులైన ఆటో కార్మికులుకు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమం లో ఆటో యూనియన్ నాయకులు రమేష్,అప్పలరాజు,ప్రసాద్,రాంబాబు,శ్రీను,అశోక్, ఆంధ్రా ప్రదేశ్ వీధి విక్రయదారుల ఫెడరేషన్ నాయకులు మచ్చమ్మ, మణి,కొండమ్మ,కొండబాబు,లక్ష్మి,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంగోడి స్పటిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ :





**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 31:**అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములు పంచాయతీ సంగోడి గ్రామంలో ఉన్న స్పటిక శివాలయాన్ని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని దేవుడి సన్నిధికి రావడం ద్వారా మనస్సాంతి దొరుకుతుందని హాయిగా ఉండగలమని ప్రతి ఒక్కరితో ప్రేమ అభిమానులతో మెలగవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఓం శాంతి ప్రతినిధులు చైర్మన్ శ్రావణ్ కుమార్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టిడిపి నాయకులు గడుతుల మురళి, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు గిరిజనులకు ఆహ్వానం



- పాడేరు ఐటిడిఏ కి పురస్కారం
- ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ

**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 31:** శుక్రవారం ఐటిడిఏ పి ఓ ఛాంబర్ నందు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ విలేకరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ బిర్స ముండా జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు నవంబర్ 1 నుండి 15 తారీకు వరకు జరగనున్నాయని కావున గిరిజనులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొవాలని తెలియజేశారు. ఈ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఐటీడీఏ నుంచి కాఫీ హౌస్ వరకు కార్నివాల్ జరుగుతుందని, ఈ కార్నివాల్ లో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభంభించేలా వివిధ రకాలైనటువంటి సంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించడం జరుగుతుందని అనంతరం కాఫీ హౌస్ నందు మొక్కలు నాటే కార్యక్రమం, బిర్సా ముండా చిత్రపటానికి మరియు గిరిజన స్వతంత్ర సమరయోధులకు పూలమాలతో నివాళులు అర్పిస్తామని తెలియజేశారు.

స్వాతంత్ర గిరిజన సమరయోధులు మరియు సాంఘిక సమస్యలపై పోరాడే గిరిజన సంఘసంస్కర్తలు ఎవరైతే గుర్తించకుండా వెనకబడి ఉన్నారో వారందరినీ పురస్కరించుకొని భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఈ జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. ట్రైబల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ తో కలిసి గిరిజనుల సాంస్కృతిక కళలు వేషధారణ మరియు జ్ఞానాన్ని డాక్యుమెంటరీ చేస్తున్నామని అన్నారు. గిరిజనులు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగినటువంటి వాళ్లు ముందుకొచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి కళను ముందుకు తీసుకుని వెళ్లే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గిరిజనులు ఎవరైతే సాంప్రదాయ వైద్య పద్ధతులు తెలిసి ఉన్నారో వాళ్లందరికీ ఆధునిక వైద్య పద్ధతులు కూడా నేర్పించి ఆపద కాలంలో ప్రాథమిక చికిత్స చేసే విధంగా వర్క్ షాపులు ఇస్తామని తెలిపారు.

ఆది కర్మయోగి అభియాన్ ద్వారా గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యక్తులకు నాయకత్వ లక్షణం పెంపొందించి గ్రామానికి ఏవైతే మౌలిక వసతులు, కెరియర్ బిల్డింగ్ నిర్మించుకునే విధంగా విలేజి యాక్షన్ ప్లాన్ తయారు చేశామన్నారు. ఈ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అల్లూరి సీతారామరాజు జిల్లా ఐటీడీఏ పాడేరు కి ఆది కర్మయోగి పురస్కారం అందజేశారని తెలియజేశారు. ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా రాబోయే ఐదేళ్లలో గిరిజన గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.

# మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం.






**పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,**

**పాడేరు,పెన్ పవర్,అక్టబర్ 31:**పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పడేరు లోని లిఈగిల్ క్లబ్ (%జూా+ాజు జశ్రీబఎ%) ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం లి“మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం”లి నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని లిఈగిల్ క్లబ్ ఇన్‌ఛార్జి శ్రీ శివశంకర్ నాయక్‌లి మరియు లిక్లబ్ కోఆర్డినేటర్ డా. డి. గణేష్‌లి ఆధ్వర్యంలో నిర్వహించారు.

కార్యక్రమానికి కళాశాల లిప్రిన్సిపాల్ డా. వి. చిట్టబ్బాయిలి అధ్యక్షత వహించి, విద్యార్థుల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచడం ఎంత ముఖ్యమో వివరించారు. యువత ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన జీవితం గడపాలని పిలుపునిచ్చారు.

శ్రీ శివశంకర్ నాయక్, ఈగిల్ క్లబ్ ఇన్‌ఛార్జి, విద్యార్థులు మత్తు రహిత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలన్నారు. లిడా. టి.ఎస్.ఎన్. రాజులి, మానసిక వైద్య నిపుణులు, ప్రభుత్వ వైద్య కళాశాల, పడేరు నుండి విచ్చేసి, మత్తు పదార్థాల వ్యసనం వల్ల కలిగే మానసిక మరియు సామాజిక ప్రభావాలు, నివారణా చర్యలు మరియు పునరావాస మార్గాలపై విశదంగా మాట్లాడారు.

కార్యక్రమం ముగిసిన తరువాత, విద్యార్థులకు లి“%ఖుఎ చీశీ ˉశీ ఐతీబస్త్రం%”లి అనే సందేశంతో కూడిన అవగాహన ఫ్లయర్లు పంపిణీ చేయబడ్డాయి. బోధన మరియు అబోధన సిబ్బంది, విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమం చివరలో డా. డి. గణేష్, ఈగిల్ క్లబ్ కోఆర్డినేటర్, అందరికి ధన్యవాదాలు తెలుపుతూ, సామాజిక బాధ్యత మరియు అవగాహన పెంపు కోసం అందరూ చేసిన కృషిని అభినందించారు.

# విశాఖ నుంచి సీలేరు, భద్రాచలం బస్సులు తిరిగి పునరుద్ధరణ

**ఏపీఎస్ఆర్టీసీ విశాఖ ఎండి మాధురి**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 31:**మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా గత కొద్ది రోజులుగా రద్దు చేసిన విశాఖపట్నం– సీలేరు – భద్రాచలం బస్సు సర్వీసులు మళ్లీ ప్రారంభమవుతున్నాయి.ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం జిల్లా మేనేజర్ మాధురి తెలిపిన ప్రకారం, శనివారం(నేటి) నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మీదుగా భద్రాచలం మరియు సీలేరు దిశగా బస్సులు పునరుద్ధరించబడుతున్నాయి. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా, రిజర్వేషన్ సదుపాయం అందుబాటులో ఉందని కూడా తెలిపారు.




# తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 31**:తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని సపర్ల, ధారకొండ పునరావాస కేంద్రాలలో బాధిత కుటుంబాలకు ఈ సరుకులను తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని సహాయక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ తెలిపారు.బాధిత కుటుంబాలకు బియ్యం, పప్పులు, నూనె,వంటి అవసరమైన వస్తువులను అందజేశారు.

# యుపిఎస్సి పరీక్షలకు సిద్ధమైన విశాఖ జిల్లా

## పూర్తిస్థాయి ఏర్పాట్లు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 31** :నవంబర్ 2 వ తేదీన జరగనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సి) పరీక్షల నిర్వహణకు విశాఖ జిల్లా పరిపూర్ణంగా సిద్ధ మైంది. పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ అధికారులను ఆదేశించా రు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆయన సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొత్తం 3,268 మంది అభ్యర్థులు ఈ పరీక్ష లకు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో 7 సెంటర్లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి నట్లు వివరించారు.జాయింట్ కలెక్టర్ తెలిపారు

ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు జనరల్ ఆప్టిట్యూడ్ టెస్ట్, మధ్యాహ్నం 2.00 నుంచి 4.00 గంటల వరకు ఆయుర్వేద టెస్ట్ జరుగుతాయి. అభ్యర్థులు పరీక్షా కేంద్రా లకు ముందుగానే చేరుకోవాలి. విద్యుత్, మెడిక ల్, జీవీఎంసీ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి,” అని సూచించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ముగ్గురు రూట్ అధికారులను, 7 సెంటర్లకు 7 తనిఖీ అధికారులను నియమించినట్లు తెలి పారు. అన్ని కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు.

## రైతులకు కోఆపరేటివ్ బ్యాంకు రుణాలు మంజూరు..

**కోపరేటివ్ బ్యాంకు నుండి రైతులకు రుణాలు పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్ మోహన్ దాస్**



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో 7 లక్షల రూపాయలు మంజూరు పి ఏ సి ఎస్ చైర్మన్. మోహన్ దాస్ వెల్లడి చేసారు
13 మంది రైతులకు ఈరోజు పిఎసిఎస్ కోపరేటివ్ బ్యాంక్ తరుపున రైతులకు లోన్ మంజూరు సేసి . లబ్ధిదారులకు. అందిచండం జరిగింది అలాగే ఈ క్రమంలో హుకుంపేట పిఎసిఎస్ చైర్మన్ మోహన్ దాస్ మరియు జిఎం శ్రీనివాసరావు బ్రాంచి మేనేజర్. శ్రీనివాస్ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గాసన్న కొట్నాపల్లి ఎంపీటీసీ మరియు హుకుంపేట మండల అధ్యక్షులు బాలకృష్ణ సీఈవో అప్పలనాయుడు సెక్రటరీ కృష్ణ చేతులు మీదుగా అందించారు. ఇందులో భాగంగా రైతుపట్టాదారులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు మంజూరు చేసారు లబ్ధిదారులు అందరు ఆనందాన్ని వ్యక్తం చేశారు

## పాడేరు శ్రీశ్రీ మాదకొండమ్మ ఆలయ కమిటీ మరియు విజయనగరం వాస్తవ్యలు పి.జనని వారి ఆర్థిక సాయంతో బారి అన్న సమారాధన.



**పాడేరు,పెన్ పవర్,అక్టబర్ 31:**శుక్రవారం రోజున పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఈరోజు ఆలయ మరియు విజయనగరం వాస్తవ్యలు పి జనని వారి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈరోజు శుక్రవారం కావడంతో సంతకు తరలివచ్చిన భక్తులు ప్రజలు ఆలయ కమిటీ మరియు విజయనగరం వాస్తవ్యలు కలిపి జరిపిన అన్నసామరదన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆలయ కమిటీని ఆకలి తీర్చినందుకు పలువురు ప్రసంశించారు
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి
రొబ్బ.ఉషారాణి మరి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు. కోటి బాబు నాయుడు, మరియు ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, లకే రత్నబయి, కొణతాల. సతీష్, కిల్లు. చంద్రమోహన్ కుమార్ పలాసి రమణమ్మ, తమ్మర్బ. ఈశ్వరరావు తమ్మర్బ. యమన కుమార్ నాయుడు, కిల్లు.వరలక్ష్మి,జంపరంగి. సత్తిబాబు గిడ్డి. లక్ష్మమ్మ, దిలీప్ కుమార్ ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దారకొండ-గుమ్మిరేవుల రహదారి మరమ్మతులకు ఆటో డ్రైవర్స్ యూనియన్ ముందడుగు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 31:**గత మూడు రోజులుగా కురిసిన మొంథా తుఫాన్ ప్రభావంతో దారకొండ నుండి గుమ్మిరేవుల వరకు ఉన్న రహదారి తీవ్రంగా దెబ్బతింది. భారీ వర్షాలతో రహదారి ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి, వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.
ప్రజల ఈ ఇబ్బందులను గమనించిన గుమ్మిరేవుల పంచాయితీ ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు స్వయంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమం చేపట్టారు. రహదారి పరిస్థితిని మెరుగుపరచేందుకు వారు ట్రాక్టర్‌ను కిరాయికి తీసుకొని, తమ సొంత ఖర్చుతో రాయి, సిప్పిలు తెచ్చి, దారకొండ నుండి గుమ్మిరేవుల వరకు రహదారిలోని గుంతలను పూడ్చుతూ మరమ్మతు పనులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మిరేవుల పంచాయతీ ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు కామేశ్వరరావు,సునీల్,రాంబాబు రామకృష్ణ, సన్యాసిరావు,సురేష్, సూరిబాబు చిరంజీవి పాల్గొన్నారు.వాహనదారుల సౌకర్యం కోసం స్వచ్ఛందంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టిన ఆటో డ్రైవర్స్ యూనియన్‌పై స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. వీరి సేవా భావం గ్రామీణ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# దేశ ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలి






- ఘనంగా 'జాతీయ ఐక్యతా దినోత్సవం
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 31 :** భారతదేశం పౌరుల యొక్క ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలని, అదే ఏక్తా రన్ ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు.
సర్దార్ వల్లభ భాయి పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా రన్ కార్యక్రమం పోలీసు శాఖల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ తోకలసి రాష్ట్రీయ ఏక్తా రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హెూం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని కొనియాడారు. నేడు ఆయన 149వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జయంతి వేడుకలను నిర్వహించు కుంటున్నామని అన్నారు. ఏకీకృత భారతదేశాన్ని రూపొందించే పనికి నాయకత్వం వహించాడని కొనియాడారు. దాదాపు 565 స్వయం పాలక రాచరిక రాష్ట్రాలను 1947 భారత స్వాతంత్ర్య చట్టం ద్వారా విలీనం చేసేందుకు ఒప్పించిన ఘనత ఆయనదని అన్నారు.
జునాఘడ్, హైదరాబాద్, కాశ్మీర్ వంటి రాష్ట్రాలను కూడా ఆపరేషన్ పోలో పేరిట భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు పటేల్ అని వివరించారు. స్వతంత్ర దేశంలో జాతీయ సమైక్యత పట్ల అతని గల నిబద్ధత,స్ఫూర్తికి భారతదేశపు ఉక్కు మనిషి అనే పేరు తెచ్చిపెట్టిందని కలెక్టర్ గుర్తుచేశారు. అటువంటి మహనీయుని కృషి, దీక్ష, పట్టుదలను స్మరించుకుంటూ ఆయన జయంతిని ఏక్తా దివాస్ గా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. దేశ సమగ్రతకు, ఐక్యతకు, భద్రతకు మేమంతా పాటుపడుతామని పునరుద్ఘాటించడానికే రన్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఏడాది కాకుండా ప్రతి రోజు ఈ విధమైన కార్యక్రమాలు చేస్తూ మనదేశం గొప్పతనాన్ని, ఐక్యతను యావత్ ప్రపంచానికి చాటిచెప్పాలని ఆకాక్షించారు.
ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, డిఎస్పి ఎస్.కె. షహబాజ్ అహ్మద్ వివిధ శాఖల అధికారులు, పోలీసులు తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల సమర శంఖారావం పూరించిన ప్రభుత్వ విప్..





**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 31పెన్ పవర్.** మండలం కేదారిపురం గ్రామంలో శుక్రవారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి స్థానిక ఎన్నికల సమర శంఖారామాన్ని పూరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల కోసం మండల స్థాయి క్యాడర్ మొత్తం కుడా సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఇప్పటి నుండే ప్రజల్లోకి కూటమి నాయకులు వెళ్లాలని కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని కార్యక్రమాల గురించి వివరించాలని నాయకులకు సూచించారు. కూటమిమూడు కూటమి తెలుగుదేశం, జనసేన,భారతీయ జనతా పార్టీల యొక్క నాయకులు, కార్యకర్తలు అందరు కూడా సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. మనం చేసిన ప్రతీ అభివృద్ధి,సంక్షేమం గురించి ప్రజలకు తెలియజేయాలని, ముఖ్యంగా సూపర్ సిక్స్,సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్ గురించి విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీ క్యాడరు స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావాలని అన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీ కేంద్రంలో మన కూటమి అభ్యర్థులు గెలిచే విధంగా కూటమి నాయకులు,కార్యకర్తలు కష్టపడి పని చెయ్యాలని అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కడ్రక కళావతి,రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కడ్రక అప్పలస్వామి,నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు,మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు,దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, మండల పార్టీ ట్రెజరర్, సొనాయిల రామారావు.మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, కూటమి నాయకులు బుజ్జేశ్వరరావు,
రామకృష్ణ,చిన్న,ప్రసాద్,దామోదర్,
రామారావు,రాజు, వెంకట్రావు, సాంబమూర్తి, కామేష్,జయంత్, గుంజన్న,దాసు,ధర్మ, పాల్గొన్నారు.

## వచ్చే నెల 2న సబ్ జూనియర్స్ కబడ్డీ ఎంపిక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబర్ 31 :** తూర్పుగోదావరి జిల్లా
కబాడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్16 సంవత్సరాల బాలురు, బాలికలు కబడ్డీ ఎంపిక స్థానిక ఎస్ కే వి టి డిగ్రీ కాలేజీలో వచ్చే నెల 2వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి జరుగుతాయని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బురిడి త్రిమూర్తులు తెలిపారు. ఈ కబడ్డి పోటీలలో పాల్గొనే క్రీడాకారుల వయసు 16 సంవత్సరాల లోపు ఉండాలని, బాలురు 60 కేజీలు, బాలికలు 55 కేజీలు లోపు ఉండాలని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డు, 3 ఆధార్ కార్డు జిరాక్స్ లు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకొని రావలసిందిగా కోరారు.ఈ ఎంపికలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు పేరం రవీంద్ర ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. జిల్లాకు సంబంధించిన 19 మండలాల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యా యులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొనవలసిందిగా కోరారు. ఇతర వివరాలకు బురిడీ త్రిమూర్తులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి, 9848735152 ను సంప్రదించవచ్చన్నారు.

# కెనరా బ్యాంక్ నూతన శాఖ పాత గాజువాక లో ప్రారంభం





**గాజువాక : పెన్ పవర్ ,అక్టోబర్ 31**
పారి శ్రామిక%శీ% గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పాత గాజువాక 80 అడుగుల రోడ్ శ్యామల స్వీట్స్ పై అంతస్థులో కెనరా బ్యాంక్ కొత్త బ్రాంచ్ ప్రారంబించారు .
ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏ. పి. రావు , ప్రాంతీయ మేనేజర్ అండ్ ఏజీఎం ఎన్. మధుసూదనరెడ్డి హాజరై బ్రాంచ్‌ను ప్రారంభించారు.
స్థానిక ప్రజలు విస్తృతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సుమారు 120 మంది స్థానికులు తో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.
స్థానికంగా వ్యాపారులు , స్థానికులు కాతా బాలకృష్ణ, పిలా రామకృష్ణ చేతులమీదుగా స్ట్రాంగ్ రూమ్ ప్రారంభించగా కృష్ణారావు దంపతులు కాష్ కౌంటర్ ని ప్రారంభించారు.
ఆటోనగర్, గాజువాక ప్రాంతాల నుండి వాసివా మరియు ఐలా సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు.
ప్రాంతీయ వ్యాపారవేత్తలు, షాపుల యజమానులు పాల్గొని తమ కరెంట్ అకౌంట్లు కెనరా బ్యాంక్‌లో ప్రారంభించాలనే ఆసక్తిని వ్యక్తం చేశారని,.
వారు తమ ప్రస్తుత రుణాలను కెనరా బ్యాంక్‌కు బదిలీ చేయాలనే ఉత్సాహం కూడా చూపించారని
,
ప్రారంభోత్సవం అనంతరం కొత్త సేవింగ్స్ అకౌంట్లు ప్రారంభమవగా, లోన్ ప్రతిపాదనలు కూడా చర్చించబడ్డాయని బ్యాంక్ సిబ్బంది తెలిపారు .
ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ బి. విజయ్ కుమార్ స్థానికులకు పలు రకాల సేవింగ్స్ అకౌంట్లు, కరెంట్ అకౌంట్లు, అలాగే వ్యక్తిగత, వ్యాపార, గృహ మరియు వాహన రుణాల వివరాలను వివరించారు. ప్రజల సహకారంతో ఈ బ్రాంచ్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు.
స్థానిక వ్యాపారవేత్తలు కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలను ఎంతో ప్రోత్సాహకరంగా మరియు ఆకర్షణీయంగా భావించారు.
ప్రజలు తమ ఆర్థిక అవసరాల కోసం బి. విజయ్ కుమార్ బ్రాంచ్ హెడ్ నేరుగా గాని, ఫోన్ నంబర్: 8331019132 ద్వారా గాని సంప్రదించవచ్చు. అని అన్నారు .
దిగ్గజులు మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై ఉత్తమమైన బ్యాంకింగ్ సేవలను అందించడమే కనరా బ్యాంక్ ధ్యేయమని తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

**భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మహా అన్నసమారాధన**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండలో శుక్రవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి కళ్యాణ మహెూత్సవం స్థానిక భక్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలభక్త భజన బృందం వారు హరిభజనలు ఆలపించి భక్తులను భక్తి మయ వాతావరణంలో ముంచేశారు. కార్యక్రమం అనంతరం భక్తుల ఆధ్వర్యంలో మహా అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# టి సి టి 2025 అంతర్జాతీయ అధ్యాపకులుగా ప్రముఖ డాక్టర్లకు ఆహ్వానం







- ✶ అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ క్యాథ్ డైరెక్టర్ డాక్టర్ డి కె బారువ
- ✶ సీనియర్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్ కె పాణిగ్రహి

**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబరు 31:** విశాఖపట్నంలోని హెల్త్ సిటీ, అపోలో హాస్పిటల్స్‌లో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ మరియు క్యాథ్ ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్ డి కె బారువ.మరియు సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ మరియు డైరెక్టర్ డాక్టర్ పాణిగ్రాహి.ఇటీవల ముగిసిన ట్రాన్స్‌కాథెటర్ కార్డియోవాస్కులర్ థెరప్యూటిక్స్ టి సి టి 2025 లో ఇటీవల అమెరికా, శాన్ఫ్రాన్సిస్కో లో జరిగినఅంతర్జాతీయ అధ్యాపకులుగా వారు ఆహ్వానించబడ్డారు. డయాబెటిస్,రక్తపోటు, మూత్రపిండాల వ్యాధి పట్ల పెరుగుతున్న ప్రాబల్యం మరియు బెలూన్ యాంజియోప్లాస్టీ ద్వారా సి సి ఎ డి చికిత్సలో ఎక్కువ మంది వృద్ధ రోగులను చేర్చడం వల్ల కాల్షియం నిక్షేపాలతో కూడిన సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధి రోజువారీ ఆచరణలో పెరుగుతోంది. సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధి చికిత్సలో అపారమైన అనుభవం ఉన్న డాక్టర్ డి కె బారువ,ఈరంగం లో మార్గదర్శక రచనలు మరియు ప్రచురణలతో, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ యొక్క ఈ గ్లోబల్ ఫోరమ్‌లో "అల్ట్రా-హై-ప్రెజర్ బెలూన్ చికిత్సలో యుటిలిటీ ఆఫ్ అల్ట్రా-హై-ప్రెజర్ బెలూన్" అనే వారి అనుభవాన్ని మరియు అధ్యయన ఫలితాన్ని తెలిచేసారు.ఈ అధ్యయనం యొక్క ఫలితంగా అదే సమావేశంలో సమర్పించబడిన మరొక మైలురాయి ట్రయల్‌కు సమానంగా ఉంది. అధ్యయనం యొక్క సారాంశం అత్యంత ప్రతిష్టాత్మకమైన మరియు అధిక ప్రభావ కార్డియాక్ జర్నల్ - జర్నల్ ఆఫ్ అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీలో ప్రచురించబడుతుంది. డ్రగ్-ఎలుటింగ్ స్టెంట్ మరియు డ్రగ్-కోటెడ్ బెలూన్ ఉపయోగించి సాపేక్షంగా కొత్త టెక్నిక్ రెండింటినీ ఉపయోగించే హైబ్రిడ్ టెక్నిక్ ద్వారా, సి ఎ బి జి కి కూడా సరిపడని డిఫ్యూజ్ కాంప్లెక్స్ కరోనరీ డిసీజ్ చికిత్సా విధానాన్ని ఆయన చూపించారు.

డి సి బి రంగంలో అనేక సహకారాలు టి సి టి లో డి సి బి పై ఒక సెషన్‌ను మోడరేట్ చేసే బాధ్యత మరియు సాంకేతికత వలన కార్డియహార్ట్ ఫెయిల్యూర్ పేషెంట్ పదే పదే ఆసుపత్రి లో అడ్మిట్ చేసి ఉంచాల్సిన పేషెంట్ లో రెగ్యులర్ సర్జరీ చేసే పరిస్తితీ లేకపోవడం తో ఈ సంక్లిష్టమైన మిట్రల్ వాల్వ్ ప్రొసీజర్ చేసి పేషెంట్ ని కాపాడటం జరిగిందనీ ఇలాంటి సంక్లిష్టమైన ప్రొసీజర్ కోసం డాక్టర్ ఎన్ కె పాణిగ్రాహి. మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా అపూర్వ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశ సమగ్రతకు స్ఫూర్తి సర్దార్ పటేల్- గూడెం కొత్త వీధిలో ఏక్తా దివస్ ఉత్సావం

ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా రన్





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 31**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ సమన్వయంతో నిర్వహించాయి.ఈ సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా రన్ కార్యక్రమం నిర్వహించబడగా, కేజీబీవీ పాఠశాల మరియు జిటిడబ్ల్యూఏ బాలికల పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హెూం శాఖ మంత్రి మరియు ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించారు. "దేశ సమైక్యతకు, ఏకీకరణకు సర్దార్ పటేల్ చేసిన కృషి అపారమైనది. ఆయన నాయకత్వంలో 565 రజప్రతిపాలక రాష్ట్రాలను భారతదేశంలో విలీనం చేసిన ఘనత ఆయనదే. జునాఘడ్, హైదరాబాద్, కాశ్మీర్ రాష్ట్రాలను కూడా ఆపరేషన్ పోలో ద్వారా భారత్‌లో విలీనం చేశారు. ఆయన కృషి, నిబద్ధత, దేశభక్తి కారణంగా ఆయనకు 'భారత ఉక్కు మనిషి' అనే బిరుదు లభించింది," అని ఎస్సై వివరించారు.అలాగే, పటేల్ జయంతిని దేశవ్యాప్తంగా 'ఏక్తా దివస్'గా జరుపుకుంటూ, దేశ సమగ్రతకు, ఐక్యతకు మనమందరం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి సంవత్సరం మాత్రమే కాకుండా ప్రతి రోజూ మన దేశ ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా కార్యక్రమాలు నిర్వహించాలి," అని ఎస్సై సురేష్ అన్నారు.పోలీస్ సిబ్బందితో మరియు పాఠశాల విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రిష్టి వరల్డ్ స్కూల్ లో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,అక్టోబర్ 31** ఆర్ఐఎన్ఎల్ - విశాఖ ఉక్కు పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమం లో భాగంగా, శ్రిష్టి వరల్డ్ స్కూల్ విద్యార్థులు ఉక్కునగరంలో ప్రజలలో ఆలోచనను రేకెత్తించే వీధి నాటిక ను ప్రదర్శించారు.

ఈ నాటికను శ్రిష్టి వరల్డ్ స్కూల్ వ్యవస్థాపకులు , డైరెక్టర్ .పి సుశీల రాణి మార్గదర్శకత్వంలో, తెలుగు మరియు క్రియేటివ్ టీమ్ సహకారంతో రూపొందించారు. మన దైనందిన జీవితంలో విజిలెన్స్ అప్రమత్తతయొక్క ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడమే ఈ నాటిక యొక్క ప్రధాన ఉద్దేశం అని స్కూల్ యాజమాన్యం తెలిపారు . తమ ప్రభావవంతమైన సంభాషణలు మరియు చక్కటి నటనతో విద్యార్థులు ఒక ఉత్తేజితమైన సందేశాన్ని అందించారు ు విజిలెన్స్ అనేది కేవలం ప్రభుత్వ విభాగాలు లేదా విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ల బాధ్యత మాత్రమే కాదుబీ అది ప్రతి భారత పౌరుడి సామూహిక బాధ్యత. జాగ్రత్తగా ఉండడం అంటే నిజాయితీగా, బాధ్యతాయుతంగా, మరియు నైతికంగా ప్రవర్తించడం ముఖ్యం అని అన్నారు . ఈ కార్యక్రమం ప్రేక్షకుల నుండి విశేషమైన ప్రశంసలు అందుకుంది. విద్యార్థుల సృజనాత్మకత, సమకాలీనత, మరియు ఉత్సాహం సమాజంలో పారదర్శకతను నెలకొల్పడానికి అవసరమైన లినిజాయితీ మరియు అప్రమత్తతలి యొక్క ప్రాముఖ్యతను చక్కగా ప్రతిబింబించాయి.





**గాజువాక : పెన్ పవర్ . అక్టోబర్ 31** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్106వ జెండా పతాక ఆవిష్కరణ కార్యక్రమం పివిఎన్ రాజు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సీనియర్ ఉద్యోగి ఎస్ గోవిందరావు పతాకావిష్కరణ చేశారు . కార్యక్రమానికి సభాధ్యక్షుడు గా గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు

బోండా బాబురావు నిర్వహించారు . గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి సుబాకర్ సాహు మాట్లాడుతూ

ఎందరో మహానుభావులు ఏఐ టి యు సి ఏర్పాటు కార్మిక హక్కులు కాపాడడం కోసం 1920 అక్టోబర్ 31వ తేదీన స్థాపించడం జరిగింది. దీనికి వ్యవస్థాపకునిగా లాలా లజపతిరాయ్ గారు స్థాపించిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఈ రోజు కార్మికులు కు ఎనిమిది గంటల పని దినం కానివ్వండి కార్మికులకి లీవులు, కానివ్వండి కార్మికుల యొక్క వెట్టి చాకిరి బానిసత్వాన్ని పోగొట్టిన ట్రేడ్ యూనియన్ ఏదైనా ఉందంటే ఏఐటీయూసీ అని కొనియాడారు కార్మిక హక్కులు ప్రతిదీ కూడా ట్రేడ్ యూనియన్ ద్వారానే వచ్చాయని చెప్పక తప్పదని కొనియాడారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మిక ఉద్యోగ మిత్రులు అభిమానులు శ్రేయోభిలాషులు విచ్చేయగా యూనియన్ అధ్యక్షుడు గా సూర్య కుమార్ ప్రతిపాదన చేయగా సభ్యుల ఆమోదంతో

ఎన్. బి. ప్రశాంత్ కుమార్ ని ఎన్నుకున్నారు.

పివిఎన్ రాజు, బోండా బాబురావు,సుబాకర్ సాహూ,కొల్లి దేముడుటెక్కలి భాస్కరరావు, పి వీరబాబు, బి రవీంద్రబాబు, సూర్య కుమార్ వెంకట్రావు, ఎన్ బి ప్రశాంత్ కుమార్, బి. రాజ్ కుమార్, నాయుడు, అప్పలస్వామి. భద్రుడు, విశ్వాస రావు, వైవి రమణ, తదితరులు పాల్గొన్నారు .

## ఘనం గా దుర్గానగర్ శ్రీ దుర్గాదేవి ఆలయం 16వ వార్షికోత్సవం

✶ దర్శనం చేసుకున్న బిజేపి రాష్ట మీడియా పేనలిస్ట్ కేఎన్ఆర్, సిఐ పార్థసారథి తదితరులు





**గాజువాక : పెన్ పవర్ ,అక్టోబర్ 31** మహా విశాఖ నగర పాలక సంస్థ 71వ వార్డు శ్రీదుర్గా గిరిపై కొలువై వున్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల అప్పలసూరి ఆధ్వర్యంలో ఘన%శీ% గా పూజలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం 7000 మందికి భారీ అన్నసమారాధన నిర్వహించారు .

బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు,71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, గాజువాక లా అండ్ ఆర్డర్ సీఐ పార్థసారథి , జిల్లా నాయకుడు గూటూరు శంకరరావు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహించారు . సందర్భంగా వారు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉన్న ఆలయాల్లో కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా ఈ దేవాలయంకి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. అందుకే గత పదహారేళ్లుగా ఆలయం అభివృద్ధి చెందిందని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల అప్పలసూరి మాట్లాడుతూ త్వరలో 35 అడుగుల బారీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆరోగ్య వనంగా , కేబుల్ రోప్ వే , లిఫ్ట వంటి సౌకర్యాలతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనం గా సత్కరించారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి-ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 31:**కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు వారి సమస్యలు తెలియజేస్తూ 9 వినతి పత్రాలను అందించారు. ఎమ్మెల్యే స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా అధికారులతో మాట్లాడారు. సమస్య చిన్నదైనా, పెద్దదైనా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సమస్య పరిష్కారం కానప్పుడు, అర్జీదారులకు అర్ధమయ్యేలా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫానుకు నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి



**వైసిపి మండల కార్యదర్శి పాతున లక్ష్మణరావు.**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 31**:మొంథా తుఫాను కారణంగా మండలంలో భారీ వర్షాలకు వరి పొలాలు, ఇల్లులు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం త్వరగా వచ్చేలా కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపి మండల కార్యదర్శి, వైసిపి సోషల్ మీడియా మండల అధ్యక్షులు పాతున లక్ష్మణ్ రావు అన్నారు. అతను ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో మొంథా తుఫాన్ తో రింతాడ, పెదవలస పంచాయతీ పరిధి గ్రామాల్లో వరి పొలాలు, ఇల్లులు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం త్వరగా వచ్చేలా ప్రభుత్వం,అధికారులు,ఎన్డీఏ నాయకులు దృష్టి సారించాలని కోరారు

# అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 31 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, వైష్ణవ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో, ఈ రోజు స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆర్జిత సేవలో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామివారిని ఉభయ దేవేరులతో కలిసి మంగళ మండపంలో అధిష్ఠింపజేసి మహోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పాంచరాత్రాగమ శాస్త్ర నియమానుసారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం వంటి శాస్త్రోక్త క్రతువులతో ప్రారంభమైన ఈ నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చేసి యజ్ఞకార్యాలు నిర్వహించారు. అనంతరం కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర%-%బెల్లం తినిపించుట, మాంగళ్యధారణ వంటి మాంగల్య కార్యక్రమాలు ఎంతో శోభాయమానంగా జరిగాయి. భక్తులు మంత్రపుష్పం, మంగళాశాసనాలలో భాగస్వాములై, స్వామివారి దివ్య కృపను పొందారు. అనంతరం భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేయబడ్డాయి. కార్యక్రమం ముగింపులో స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించి భక్తులందరినీ పరమానందంలో ముంచెత్తారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్య నిర్వహణాధికారిణి మాట్లాడుతూ "భక్తులు ఆచారసంపూర్ణంగా స్వామివారి సేవలో పాల్గొనడం విశేషం. సింహాచలం దేవస్థానంలో ప్రతిరోజూ జరిగే నిత్య కల్యాణం భక్తుల మనోకాంక్షలు నెరవేర్చే దివ్యసేవ" అని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై "జై నరసింహ! జై శ్రీమన్మహాప్రభో!" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# మెంతా తుఫాన్ బాధితులకు సహాయం

ఎమ్మెల్యే చేతుల మీదుగా నిత్యావసర, నగదు పంపిణీ





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 31** : మెంతా తుఫాన్ కారణంగా విశాఖ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. తుఫాన్ ప్రభావిత ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించిన విధంగా, రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయ చర్యలను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం, గోపాలపట్నంలో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా, తక్షణ ఆర్థిక సహాయం కింద ఒక్క వ్యక్తికి రూ. వెయ్యి, గరిష్టంగా ఒక కుటుంబానికి రూ. 3వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు, రెవిన్యూ మరియు సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు, అలాగే కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలతో గణబాబు ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని, తుఫాన్ వల్ల ఎవరూ ఇబ్బందిపడకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాంత ప్రజలు ఈ సహాయ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తుఫాన్ నష్టాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ అండతో తాము త్వరగా కోలుకుంటామని తెలిపారు.

# యలమంచిలి కిషోర్‌ను పరామర్శించిన ప్రభుత్వ విప్ గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 31** : ఇటీవల అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన 90వ వార్డ్‌కు చెందిన టీడీపీ నాయకుడు యలమంచిలి కిషోర్ ని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు శుక్రవారం ఆయన నివాసంలో వెళ్లి పరామర్శించారు. కిషోర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ "పార్టీకి బలమైన స్థంభాలగా నిలిచిన నాయకులు ఆరోగ్యంగా ఉండాలని మన అందరి కోరిక. కిషోర్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలోకి రావాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. పరామర్శ కార్యక్రమంలో 90వ వార్డ్ టీడీపీ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, టీడీపీ నాయకులు యలమంచిలి ప్రసాద్, శరగడం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కిషోర్ కుటుంబ సభ్యులు ఈ సందర్భంలో గణబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు కిషోర్ త్వరగా కోలుకుని మళ్లీ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా

# సర్దార్ పటేల్ కి ఘన నివాళులు





**అనకాపల్లి జిల్లా పోలీసుల ఆరాధన**

**అనకాపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 31 :** దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ రోజు జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివాస్)ను అనకాపల్లి జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్. మోహనరావు ప్రధాన అతిథులుగా పాల్గొని, సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తి పూర్వక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ "స్వాతంత్ర్యానంతరం దేశ సమైక్యతకు మార్గదర్శకుడిగా నిలిచిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ భారతదేశాన్ని ఒకే జాతీయ భావన కింద ఏకం చేశారు. ఆయన దృఢ సంకల్పం, దేశభక్తి, పరిపాలనా నైపుణ్యం ఈ తరాలకు మార్గదర్శకం" అని పేర్కొన్నారు. తదుపరి అదనపు ఎస్పీలు పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ "దేశ సమగ్రత, ఐకమత్యం, భద్రత కాపాడటంలో ప్రతి పోలీసు సభ్యుడు సర్దార్ పటేల్ స్ఫూర్తిని అనుసరించాలి. ప్రజల్లో జాతీయ ఏకత్వ భావనను విస్తరింపజేయడంలో భాగస్వాములవుదాం" అని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు "రాష్ట్రీయ ఏక్తా ప్రతిజ్ఞ" తీసుకుని, దేశ ఐక్యత కోసం అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, లక్ష్మీ, రమేష్, మన్మధరావు, ఎస్సైలు రమణయ్య, ప్రసాద్, సత్యనారాయణ, అలాగే ఇతర పోలీసులు పాల్గొన్నారు.

# సింహాచలం శ్రీ స్వామివారి సన్నిధిలో తిరువీధి వైభవం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 31 :** "నమో నారసింహా!" నినాదాలతో సింహాచలం పర్వతం మార్మోగింది. దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈ రోజు స్వామివారి శుక్రవారం తిరువీధి ఉత్సవం భక్తి సాన్నిధ్యంతో అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తి సింహాద్రి అప్పన్న స్వామి వారు ఉభయ దేవేరులతో కలిసి రత్నవాహనంపై తిరువీధుల్లో విహరించగా, స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి దివ్యానుభూతిని పొందారు. ఆలయ ప్రాంగణం "జై నరసింహ! జై అప్పన్న!" నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా వేద పండితులు వేదపారాయణం నిర్వహించి, స్వామివారి సన్నిధిలో శాంతి, సమృద్ధి, సకలమంగళాలను కోరుతూ మంగళ హారతులు సమర్పించారు. భక్తులు స్వామివారి దివ్యరూపాన్ని దర్శించి పులకరించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు తమ కోరికలతో సంకల్పాలు చేసుకున్నారు. ఆలయ అధికారులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చక్కగా నిర్వహించారు. తిరువీధి అనంతరం స్వామివారి ప్రసాదాలు, తీర్థాలు భక్తులకు పంపిణీ చేయబడ్డాయి.

# షిర్డీ సాయిబాబా ఆలయానికి గుమ్మం దానం

పెందుర్తి వైసిపి నేత కోడిగుడ్ల దేవి సాంబ సేవ స్ఫూర్తిదాయకం



**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 31** :రాజయ్యపేట పంచాయతీ పరిధిలోని అప్పనపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంకు ప్రధాన ద్వారం (ముఖ గుమ్మం)ను అంకితభావంతో పెందుర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైయస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోడిగుడ్ల దేవి సాంబ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధల మధ్య గుమ్మం ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక పూజారులు వేద మంత్రాల మధ్య పుణ్యాహవచనం, హారతులు, సాయిబాబా భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోడిగుడ్ల దేవి సాంబ మాట్లాడుతూ "సాయిబాబా సన్నిధి నిర్మాణం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా, ఐక్యతకు ప్రతీకగా మారాలి. భక్తి, సేవ, మానవతా విలువలను పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా నాయకులు పిల్ల సాయి రామ్ పాత్రుడు, వార్డు మెంబర్ సూర్యనారాయణ, రాయవరపు విజయ్, అప్పాచి పాత్రుడు, కరక అప్పలస్వామి తదితరులు పాల్గొని స్వామి సేవలో తమ భాగస్వామ్యాన్ని తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**ముంచంగిపుట్టు వైసిపి నాయకులు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 31.** ముంచంగిపుట్టు మండలంలో గల కించాయిపుట్టు, కరిముక్కిపుట్టు పంచాయతీలో వైసీపీ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నట్లు వైసిపి నేతలు రాంప్రసాద్, అర్జున్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ జిల్లా అధ్యక్షులు మత్స్య రాస విశ్వేశ్వరాజు, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, జిల్లా చైర్ పర్సన్ అరబీరు సుభద్రల సూచనలతో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం చేపడుతున్న మన్నారు. ఈ నేపద్యంలోనే వర్కగుమ్మి, ధూళిపుట్టు, గొర్రెలమెట్ట, సరసంగి, వెచ్చంగి, దుర్కగూడ తదితర గ్రామాలలో కోటి సంతకాలు సేకరణకార్యక్రమం నిర్వహించమన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసీపీ అరకు నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు వి. కొండలరావు, అరకు ఎంప్లాయిస్, పెన్షనర్ల అధ్యక్షులు మోదకొండ, సన్యాసిరావు, పాపారావు, తిరుపతి రావు, ఆనందరావు జయరాం తదితరులు పాల్గొన్నారు.



# జీవీఎంసీ జోన్ 2 పరిధి 13 వ వార్డు లో తొలగించిన చెట్లు కొమ్మలు



**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబరు 31:**జీవీఎంసీ జోన్ 2 పరిధి 13 వ వార్డు పరిది ప్రదాన రహదారి కి ఇరువైపుల చెట్ల కొమ్మలు పెరిగి,ప్రధానంగా ఆర్టీసీ విద్య సంస్థల బస్సులు రాకపోకలకు చెట్ల కొమ్మలు అడ్డుగా మారడంతో ఈ రహదారి ప్రయాణం అంటే డ్రైవర్లకు అగ్ని పరీక్ష గా మారింది. ఉదయం సాయంత్రం స్కూలు కాలేజీ ఉద్యోగాలకు నగరానికి తరలి వెళ్లే రద్దీ సమయంలో ఈ మార్గాలలో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. ఇది గమనించిన స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ప్రజలు వాహనదారుల అభ్యర్థనలు మేరకు ప్రధాన రహదారి కి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను జీవీఎంసీ ఆర్టికల్చర్ విభాగ సిబ్బంది కొంతవరకు తొలగించారు. మిగిలిన చెట్లు కొమ్మలను సోమవారం తొలగిస్తారని అదేవిధంగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న బడ్డీలు ఆక్రమణలు కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ తెలియజేశారని దానికి ప్రజలు సహకరించి స్వచ్ఛందంగా వారు తొలగించాలని కార్పొరేటర్ తెలియజేశారు.

ప్రధాన రహదారి రోడ్లు నిర్మాణ పనులకు అధికారులతో మాట్లాడడం జరిగిందని ఆక్రమణలు బడ్డీలు తొలగింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత అనంతరం రోడ్లు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని కార్పొరేటర్ తెలియజేశారు. శుక్రవారం జీవీఎంసీ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు. ఆధ్వర్యంలో జీవీఎంసీ సిబ్బందితో తొలగించిన చెట్ల కొమ్మలను వాహనాలతో తొలగించారు. చెట్ల కొమ్మలను తొలగించడంతో విశాలమైన రోడ్లు కనిపించడంతో ఈ రహదారిపై ప్రయాణం సుఖవంతం అవుతుందని.

# డీఐజీ గోపినాథ్ జట్టి నేతృత్వంలో జాతీయ సమైక్యతా దినోత్సవం

పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపప్రజ్వలన





**విశాఖపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 31** : దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి స్వర్గీయ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు విశాఖపట్నం రేంజ్ పోలీసు కార్యాలయంలో "జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్)" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపినాథ్ జట్టి, పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపప్రజ్వలన చేసి భక్తి పూర్వకంగా నివాళులర్పించారు. తదనంతరం డీఐజీ మాట్లాడుతూ "భారత స్వాతంత్ర్యానంతరం 562 రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ చూపిన దూరదృష్టి, ధైర్యం, పరిపాలనా నైపుణ్యం దేశ చరిత్రలో అపూర్వమైనది. ఆయన చూపిన దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తి నేటికీ ప్రతి భారతీయుడికి మార్గదర్శక దీపంలాంటిదని అన్నారు. అలాగే ఆయన పోలీసు సిబ్బందిని ఉద్దేశించి "దేశ సమైక్యత, ప్రజల భద్రత, అంతర్గత శాంతి కోసం మనం నిస్వార్థంగా అంకితమవ్వాలి. పటేల్ ఆత్మస్ఫూర్తిని మన సేవలలో ప్రతిబింబింపజేయాలని పిలుపునిచ్చారు. తరువాత డీఐజీ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. దేశ ఐకమత్యం, సమగ్రత, అంతర్గత భద్రతను కాపాడేందుకు తాము ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తామని అందరూ సంకల్పం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్ బాల సూర్యారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సిబ్బందికి సర్దార్ పటేల్ జీవితం, సేవలపై చిన్న చలనచిత్రం ప్రదర్శించబడింది.

# అన్నదేవరపేటలో మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 31:**దేశంలోని ప్రతీ గ్రామంలో అన్ని గృహాలకు మంచినీటిని అందించాలి అనే కార్యక్రమంలో భాగంగా అన్నదేవరపేట గ్రామంలోని బీసీ కాలనీలో మంచినీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ డైరెక్టర్లు వెలుగుబంటి బాలకృష్ణ, చెవ్వూరి బంగార్రాజు తదితరులు పాల్గొని, మంచినీటి నిర్మాణ పనులను పరిశీలించారు.

# పోలీసు శాఖకు విశిష్ట సేవలందించిన ఏఎస్సై అప్పారావుకి ఘన సన్మానం







అనకాపల్లి జిల్లా పోలీసుల స్ఫూర్తిదాయక వీడ్కోలు కార్యక్రమం

**అనకాపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 31** : పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ప్రజల భద్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఏఎస్సై ఈతకోట అప్పారావుకి అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు తెలిపింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో స్నేహపూర్వక వాతావరణంలో వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్. మోహన్ రావు ముఖ్య అతిథులుగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారిని ఘనంగా సత్కరించారు. ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి, ఆయన సేవలను గుర్తించారు. అనంతరం ఈతకోట అప్పారావు మరియు ఆయన సతీమణికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎం. దేవ ప్రసాద్ మాట్లాడుతూ "పోలీసు సేవ అనేది కేవలం ఉద్యోగం కాదు, అది కర్తవ్యబోధతో నిండిన సేవా యజ్ఞం. అప్పారావు చూపిన క్రమశిక్షణ, సమయపాలన, ప్రజల పట్ల ఉన్న మమకారం, నిబద్ధత తదితర లక్షణాలు పోలీసు శాఖకు ఆదర్శం. సుమారు 35 సంవత్సరాలపాటు ఉమ్మడి అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. తదుపరి అదనపు ఎస్పీ ఎల్. మోహన్ రావు మాట్లాడుతూ "పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని మేమంతా కోరుకుంటున్నాం. పోలీసు శాఖ ఎల్లప్పుడూ తన మాజీ సిబ్బందిని స్మరిస్తూ, గౌరవిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. ఏఎస్సై ఈతకోట అప్పారావు, ముఖ్యంగా అనకాపల్లి సిసిఎస్లో తన సేవలతో ప్రసిద్ధి పొందారు. అనేక క్లిష్టమైన కేసులను విజయవంతంగా ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో, కేసు ప్రాపర్టీలను తిరిగి రికవరీ చేయడంలో తన నైపుణ్యాన్ని నిరూపించారు. ఆయన పరిశీలన, కర్తవ్య నిబద్ధత సహచర అధికారులకు స్ఫూర్తిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, లక్ష్మి, రమేష్, మన్మధరావు, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సత్యనారాయణ, కార్యాలయ సూపరింటెండెంట్ గిరి, సీనియర్ అసిస్టెంట్ అప్పలరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సభ ముగింపులో సహచరులు, సీనియర్ అధికారులు, సిబ్బంది అందరూ ఈతకోట అప్పారావుని పూలదండలతో సత్కరించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిశ్చితార్థన వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్



నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 31** : సుజాత్‌నగర్‌లోని ఓజోన్ కన్వెన్షన్ హాల్‌లో ముమ్మన కుటుంబ సభ్యుల నిర్వహణలో జరిగిన నిశ్చితార్థ వేడుక ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ హాజరై, కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. అనేక రాజకీయ, సామాజిక ప్రముఖులు, కుటుంబ బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు ఈ వేడుకలో పాల్గొని ముమ్మన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక ప్రాంగణం పూలతో, లైటింగ్ అలంకరణలతో మెరిసిపోగా, ఆనందం, సంతోషం నిండిన వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అదీప్ రాజ్ వధూవరులకు "వివాహ బంధం అనేది మనుషుల జీవితంలో అత్యంత పవిత్రమైన ఆరంభం. కాబోయే వధూవరులు సుఖసంతోషాలతో, పరస్పర ప్రేమాభిమానాలతో కుటుంబ బంధాన్ని గౌరవిస్తూ, ఆదర్శ దంపతులుగా నిలవాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ పెద్దలు, రాజకీయ నాయకులు, సుజాతనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని వధూవరులను అభినందించారు. వేదికపై పుష్పగుచ్ఛాలు, మాలలతో కాబోయే జంటను సత్కరించారు. అనంతరం అతిథులందరికీ భోజన ఏర్పాట్లు చేయబడగా, వేడుక సంతోష వాతావరణంలో ముగిసింది.

# 33 కెవి విద్యుత్ లైన్‌పై పడిన చెట్ల తొలగింపు- విద్యుత్ సరఫర పునరుద్ధరణ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ అక్టోబర్ 31:**ఏపీ జెన్ కో సీలేరు నుంచి డొంకరాయి వెళ్తున్న 33 కెవి విద్యుత్ లైన్‌పై రెండు భారీ చెట్లు కూలిపోవడం వలన మంగంపాడు, దుప్పులవాడ, దారకొండ, గుమ్మిరేవుల, అమ్మవారి దారకొండ వంటి నాలుగు పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సబ్‌స్టేషన్ నుంచి దుప్పులవాడ స్టేషన్‌కు వెళ్తున్న 33 కెవి విద్యుత్ వైర్లపై శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలప్పుడు సంపంగి గొంది అటవీ ప్రాంతంలో చెట్లు పడడం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనకు వెంటనే స్పందించిన జెన్ కో సిబ్బంది, లైన్‌మెన్ ఏఈ ప్రభాకర్ రావు నేతృత్వంలో కూలిన చెట్లు తొలగించి, తెగిపోయిన విద్యుత్ వైర్లను మరమ్మత్తు చేసి, 10 గంటలకు విద్యుత్ సరఫరాను యధావిధిగా పునరుద్ధరించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంలో స్థానికులు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోబడినట్లు అధికారులు తెలిపారు.

# వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు





సీఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహణ

**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 31** : దేశ సమైక్యతకు, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని, విశాఖ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ రోజు గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు, ఎస్సైలు అప్పలనాయుడు, రామారావు, రైటర్ అప్పారావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన స్వాతంత్ర్యం అనంతరం అనేక రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన చూపిన దేశభక్తి, నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుంది. మనం ఆయన చూపిన మార్గంలో నడవాలన్నారు. అతను మరింతగా వివరించారు ం పటేల్ జీవితం కేవలం రాజకీయ చరిత్ర కాదు, అది దేశ ఐక్యత, పరిపాలనా దృక్పథం, ప్రజా సేవకు ప్రతీక. నేటి తరానికి ఆయన చూపిన ధైర్యం, సంకల్పం ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞతో పోలీసులు తమ సేవా మనోభావాన్ని మరోసారి ప్రజల ముందుకు చాటారు. అనంతరం పోలీస్ సిబ్బంది స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. పటేల్ చూపిన ఐక్యతా సందేశాన్ని ప్రకృతి సంరక్షణతో అనుసంధానిస్తూ ఈ కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ తరహా కార్యక్రమాలు దేశభక్తి, ఐక్యత, సామాజిక చైతన్యం అనే విలువలను ప్రజల్లో వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పోలీస్ విభాగం కేవలం శాంతి భద్రత పరిరక్షణకే కాక, జాతీయ సమైక్యతా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే సామాజిక శక్తిగా కూడా వ్యవహరిస్తోందని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.



# ఎగురుతున్న డ్రోన్లు పై ఎందుకు చర్యలు లేదు.



**ఆదివాసీ గిరిజన సంఘం,**
**హైడ్రో ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ**

**అరకులోయ పెన్ పవర్ 31:**అల్లూరి జిల్లాలో అరకు అనంతగిరి, హుకుంపేట మండలపరిధిలో లోతేరు, వేంగడ, మజ్జివలస, పట్టాం ఏరియాలో రాత్రి పూట డ్రోన్ల కలకలం ఆదివాసులకు భయాందోళ కలిగిస్తుందని జిల్లా కలెక్టర్, ఎస్పీ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేశారు.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి జిల్లా,అరకులోయ మండలం, పంచాయతీ తోడంబువలస,లండిగూడ అనంతగిరి మండలం వేంగడ, మెట్టపాడు గాఫ్యవలస గోమంగిపాడు దాలిమ్మపుట్టు కొత్తవలస వాలసి, హుకుంపేట మండలం మజ్జివలస ,కుసుమవలస, పట్టాం పంచాయితీ పరిసర ప్రాంతాల్లో బుధవారం ,గురువారం రాత్రి పూట డ్రోన్లు ఎగురుతూన్నాయని ఈ విషయం పాడేరు డీఎస్పీకి ఆధారాలతో పిర్యాదు చేశామన్నారు ఒకపక్క జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ డ్రోన్ ఎగరేస్తున్న అనుమానిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్నప్పటికీ ఆచరణలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం

డ్రోన్లు నవయుగ కంపెనీలకు చెందిన అనుమానిత వ్యక్తులు డ్రోన్లు ఎగిరిస్తున్నారని డ్రోన్లు ఎగిరిస్తున్న అనుమానిత వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని పలుమార్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ కు ఫిర్యాదులు చేసినప్పటికీ కనీసం పట్టించుకోవడంలేదని నవయుగ కంపెనీ వ్యక్తులు డ్రోన్లతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సర్వేలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. మా అడవులు, భూములు ,పంటపొలాలు, కాఫీ మిరియాల తోటలు జోలికొస్తే తరిమికొడతామని హైడ్రో ప్రాజెక్ట్ నిర్మాణం కోసం జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తున్నారని ఆదివాసులకు జలసమాధి చేసే ప్రయత్నం జిల్లా అధికార యంత్రాంగం మానుకోవాలని ఆదివాసీల పక్షాన నిలబడాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ డ్రోన్ ఎగిరిస్తూ ఆదివాసులకు భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి జి బుజ్జిబాబు నాయకులు రాము కిల్లో బుజ్జిబాబు హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ బస్కి కన్వీనర్ బురిడీ దశరథ్, జిల్లా కో కన్వీనర్ జగన్నాథం మగ్గన్న పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ



**మాధవధార, పెన్ పవర్ అక్టోబరు 31,**:జీవీఎంసీ 51వ వార్డు భీమ నగర్ 263 బూత్ పరిదిలో స్థానిక నాయకులు ఎర్పాటు చేసిన మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణలి

కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులులి మరియు లి51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పాల్గొని ప్రతి గడపకు వెళ్ళి మెడికల్ కాలేజ్ ప్రవేటికరణ వ్యతిరేకరణ సంతకాల సేకరణ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు గ్రామీణ ప్రాంతాలలో మరియు పెద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.అందువలన ప్రైవేటీకరణ వల్ల వైద్యం ఖరీదైపోయి సామాన్యులకు అందకుండా పోతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రజలంతా కలిసికట్టుగా పోరాడాలి అని కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రభుత్వానికి మన నిరసనను తెలియజేసే ఒక శక్తి వంతమైన మార్గ%శీ% కావాలి అని ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మన హక్కులను కాపాడుకోవాలి అని ముక్తకంఠం తో తెలిపారు.

# ఏ.అన్నవరం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పి అమిత్ బర్ధర్.





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 31:**–అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్, శుక్రవారం ఎ.అన్నవరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసు పత్రాలు, రిజిస్టర్లు తదితరాలను పరిశీలించారు. పోలీసు సిబ్బందితో పలు అంశాలపై చర్చించి, పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, ప్రజా సేవా కార్యక్రమాల అమలు పట్ల సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా, చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, అన్నవరం వీరబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు**





**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 31** : స్థానిక పెందుర్తి మండలం, రాజయ్యపేట పంచాయతీ బంధవానిపాలెం గ్రామంలో, పెందుర్తి జడ్పీటీసీ ఉప్పిలి దేవి కనకరాజు ఆధ్వర్యంలో, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందించడం మరియు పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్య అవకాశాలను కల్పించడం కోసం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తూ ప్రయత్నిస్తున్నందుకు వైఎస్సార్‌సీపీ బలంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. క్రొత్త కార్యక్రమానికి ఉద్దేశ్యంగా, జడ్పీటీసీ ఉప్పిలి దేవి మరియు సర్పంచ్ పార్వతీ మొదటి సంతకాలు చేసి ఈ సంతకాల సేకరణను ప్రారంభించారు. అదీప్ రాజ్ మరో కార్యక్రమంలో, నూతనంగా మండల పార్టీ కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పల్లా అప్పలస్వామిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవి సాంబ, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను, రాజయ్యపేట సర్పంచ్ మూలంపాక పార్వతీ, గుర్రంపాలెం సర్పంచ్ ఉగ్గిన గోవింద్, బొడ్డు ప్రకాష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు గొంప అప్పారావు, నక్క మహేష్, వార్డు మెంబర్లు పిల్ల వెంకట నారాయణ పాత్రుడు, సూర్య నారాయణ, పుచ్చ బంగారు బాబు, మొల్లి వరలక్ష్మి, గొంప సింహాచలం, మండల పార్టీ సభ్యులు పల్లా అప్పలస్వామి, మాజీ సర్పంచ్ గోరాపల్లి సాంబ మరియు గ్రామ ప్రజలు భాగస్వాములయ్యారు.

# జిల్లా కలెక్టర్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి



- గిరిజన సంఘాల డిమాండ్.
- ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బాధితుల సమావేశం.

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 31:–** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంప్ స్టోరేజ్‌లపై ఉద్యమాలు చేస్తున్న గిరిజన నాయకులపై క్రిమినల్ కేసులు వేస్తామని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని గిరిజన నాయకులు డిమాండ్ చేశారు.

ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కన్వీనర్ బోనంగి చిన్నయ్య పడాల్, కో–కన్వీనర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్ తదితరులు ఈమేరకు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఎర్రబొమ్మల పంచాయతీ, ఏర్నాపల్లి గ్రామంలో ప్రాజెక్ట్ బాధిత గిరిజనులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, ఈ నెల 27న జిల్లా కేంద్రంలో హైడ్రో పవర్ ప్రాజెక్టులపై నిపుణుల కమిటీతో జరిగిన సమావేశంలో కలెక్టర్ చేసిన వ్యాఖ్యలు గిరిజనుల మనోభావాలను దెబ్బతీశాయని అన్నారు. ప్రాజెక్టులపై పోరాటాలు చేస్తున్న నాయకులపై కేసులు వేస్తామని కలెక్టర్ ఎస్పీ సమక్షంలో చెప్పడం అత్యంత అనుచితమని పేర్కొన్నారు.

ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 భూబదలాయింపు చట్టం ఉన్నప్పటికీ గిరిజన ప్రాంతాల్లో భూములు ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాని, నవయుగ, షిరిడి సాయి ఎలక్ట్రికల్ ప్రైవేట్ కంపెనీలకు జీవోలు జారీ చేసి రహస్యంగా సర్వేలు నిర్వహిస్తోందని ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గిరిజనులు ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఫలితంగా నేటి వరదల్లో అనేక గ్రామాలు నీటమునిగాయని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ప్రాజెక్టులు, డ్యాములు పేరుతో గిరిజనులు తమ భూములను కోల్పోయి వలసలు వెళ్లిపోవాల్సి వచ్చిందని తెలిపారు.అనంతగిరి, అరకు, హుకుంపేట, చింతపల్లి, జికేవీధి, కొయ్యూరు మండలాల్లో ప్రతిపాదిత హైడ్రో పవర్ పంప్ స్టోరేజ్‌లపై ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం గిరిజన చట్టాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఉద్యమాలపై బెదిరింపులకు దిగడం కలెక్టర్‌కు తగదని, మాట్లాడే స్వేచ్ఛ రాజ్యాంగ హక్కు అని గుర్తు చేశారు.గతంలో ఉన్న కలెక్టర్లు గిరిజనుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు చూపారని, ప్రస్తుత కలెక్టర్ కూడా అదే సహానుభూతితో వ్యవహరించాలని కోరారు. ఇప్పటికే 459 పేజీల ఫైనల్ ఫీజిబుల్ రిపోర్ట్ సిద్ధమైందని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కలెక్టర్ వ్యాఖ్యలపై స్పందించాల్సిందిగా డిమాండ్ చేశారు.ప్రస్తుతం 1/70 చట్టం అమలు లోపించడం, జీవో నెం.3రద్దుతోఉద్యోగావకాశాలు కోల్పోవడం, ఇప్పుడు హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో భూములు కోల్పోవడం గిరిజనుల ఆవేదనకు కారణమని చెప్పారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజనులు ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎర్రబొమ్మలు సర్పంచ్ లోత పండయ్య, ఉపసర్పంచ్ సెగ్గె సోమరాజు, తంబీలి బాబురావు, పాంగి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రో ప్రాజెక్ట్ రహస్య సర్వే పత్రాలు చూస్తున్న బాధిత గిరిజనులు మరియు చిన్నయ్య పడాల్.

# బలుసు పాపారావు మృతి సీపీఐ పార్టీ కి తీరని లోటు



**ఎటపాక, పెన్ పవర్,అక్టోబర్ 31:** సమ, సమాజ స్థాపన కోసం, తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన బలుసు పాపారావు మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని సీపీఐ నాయకులూ పేర్కొన్నారు. ఎటపాక మండలం సీతాపురం గ్రామానికి చెందిన బలుసు పాపారావు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతదేహంపై సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రావుల పల్లి రవి కుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, చింతూరు సీపీఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు,మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, వరద బ్రహ్మం,లంబూ శ్రీను, సున్నం శ్రీను,సవలం శ్రీరాములు మృతదేహంపై రెడ్ క్లాత్, సీపీఐ జెండా కప్పి నివాళులర్పించారు.

# కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డలో నూతన బోటు పంపిణీ చేయాలి

- బోట్లు మంజూరు చేయాలని గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ వినతి పత్రము.
- కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వెంగడ జగన్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 31.**అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, సుజనకోట పంచాయతీ కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డలో బోటు పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వెంగడ జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మత్స్య గెడ్డ దాటుటకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సరుకుల వారపు సంతకు రావాలన్న రాకపోకలు మత్స్యగెడ్డ రంధ్రాలు బొట్టునే ఆధారంగా ఉన్నాయన్నారు.గత ప్రభుత్వం మంజూరు చేసిన బోటు పాతబడి రంధ్రాలు ఏర్పడి నీరు చేరి ప్రమాద భరితంగా మారిందని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గెడ్డ దాటే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. బోటు రంధ్రాలు ఏర్పడి మరమ్మతులకు గురి అయిందని గెడ్డ దాటాలంటే ప్రాణాలకు ప్రమాదాలు పొంచి ఉందని తెలిసి కూడా తప్పని పరిస్థితుల్లో ప్రాణాలను గుప్పెట్లు పెట్టుకుని బోటులో పది గ్రామాల ప్రజలు దాటుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంధ్రాలను మూసి గెడ్డ దాటవలసిన పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు తీవ్ర భయాందోళనతో రాకపోకలు జరుపుతున్నారని అన్నారు. నూతన బోట్లు మంజూరు చేయాలని పాడేరు జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీ పూజలకు వినతి పత్రాన్ని అందజేశామని జగన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి స్పందిస్తూ బోట్లు మంజూరు చేయాలని సంబంధిత మత్స్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రంగం తక్షణమే నూతన బోట్లు మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ అసిస్టెంట్ లీల ప్రసాద్ పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగమే రక్షణకు పునాది






**సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా చింతపల్లిలో ఘనంగా అమరవీరుల సంస్మరణ ర్యాలీ.**

**చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పి నవజ్యోతి మిశ్రా.**

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 31:**–చింతపల్లి మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.

దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సమాజ మార్పు కోసం, ప్రజల భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం అపారమని, వారి స్ఫూర్తితోనే పోలీసులు సమాజ సేవలో ముందుకు సాగుతున్నారని

చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు.

ఉదయం పోలీస్ స్టేషన్ ప్రాంగణం నుంచి ప్రారంభమైన వాక్ అండ్ రన్ ఫర్ మార్టర్స్ ర్యాలీ అంబేద్కర్ ప్రధాన కూడలి నుంచి రంగా సెంటర్, చింతపల్లి టీ జంక్షన్ మీదుగా ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాల వరకు సాగింది.

ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా, సీఐ వినోద్‌బాబు, ఎస్సైలు వెంకటేశ్వరరావు, వెంకటరమణ స్వయంగా ముందుండి పాల్గొనడంతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా మారింది.

పోలీసులు, విద్యార్థులు, ప్రజలు కలిసి జై పోలీస్%–%జై అమరవీరులు నినాదాలతో చింతపల్లి వీధులను మారుమ్రోగించారు. సాయంత్రం నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. వెలుగుల మధ్య పోలీసులు అమరవీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని పోలీస్ స్ఫూర్తికి వందనాలు అర్పించారు.

ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా మాట్లాడుతూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల రక్షణకు కట్టుబడిన ప్రతి పోలీస్ అధికారి మనందరికీ ఆదర్శం. వారి త్యాగం వల్లే సమాజం నిశ్చింతగా జీవిస్తుంది. అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ప్రతి పోలీస్ సిబ్బంది ఆ త్యాగస్ఫూర్తిని మార్గదర్శకంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్, ఏపీఎస్పీ, స్థానిక పోలీసులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీ ముగిసిన అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో దీపాలతో జ్యోతి సర్కిల్ రూపకల్పన చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





- అమలాపురం ఏరియా హాస్పిటల్ -సహృదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో
- రక్తదానం చేసిన కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీరా.

**రావులపాలెం,పెన్ పవర్ అక్టోబర్ 31:**పోలీస్ అమరవీరుల సంస్మరణ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రావులపాలెం మల్లిడి కనికి రెడ్డి కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని అమలాపురం ఏరియా హాస్పిటల్, సహృదయ ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేయగా, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, సేవా సంస్థ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం పట్టణ సీఐ ఎం.శేఖర్ బాబు, రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ హాజరయ్యారు.రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందిని, యువతను ఎస్పీ రాహుల్ మీనా ప్రశంసించారు.

ఆయన మాట్లాడుతూ ః

"పోలీసు అమరవీరులు ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగం మనందరికీ ఆదర్శం. రక్తదానం మనిషి చేయగలిగే అత్యుత్తమ సేవలలో ఒకటి. ఈ సేవలో పాల్గొనడం ద్వారా అమరవీరుల త్యాగానికి నిజమైన నివాళి అర్పించినట్టే అవుతుంది" అన్నారు.ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ః

"ప్రజల రక్షణ కోసం కష్టపడే పోలీసు సిబ్బంది దేశానికి వెన్నెముక లాంటివారు. వారిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని" పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది, సచివాలయం మహిళా పోలీసులు, స్థానిక యువత, సేవా సంస్థ సభ్యులు రక్తదానంలో పాల్గొన్నారు. మొత్తం 200వందల యూనిట్లు రక్తాన్ని సేకరించామని సహృదయ బ్లడ్ బ్యాంక్ వారు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేశారు.

సహృదయ ఫౌండేషన్ ప్రతినిది పైడ రాజేష్ మాట్లాడుతూ ః

"రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలు రక్షించవచ్చు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం అని తెలిపారు.ఇంత దిగ్విజయంగా జరగడానికి సహాయపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన రావులపాలెం పట్టణం సీఐ ఎం శేఖర్ బాబు వారి సిబ్బంది.





# తుఫాను బాధితులకు బియ్యం, నిత్యవసరాలు పంపిణీ.

**తుఫాను బాధితులను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది.**

**ఆర్డిఓ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం.**





**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 31:** ప్రకృతి విపత్తు సమయాలలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పేర్కొన్నారు. మొ%శీ%తా తుఫాన్ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు శుక్రవారం బియ్యం, నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు.కె గంగవరం మండలంలోని దంగేరు, కోటిపల్లి గ్రామాల్లోని తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బాధితులకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు చొప్పున, అలాగే కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార తదితర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ తుఫాను పునరావాస శిబిరాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం బియ్యం,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించింది అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తుఫాను వల్ల ఉపాధి కోల్పోయి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారిని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి పేదలు ఇబ్బందులు పడకుండా బియ్యం, నిత్యవసరాలు పంపిణీకు ఆదేశించారన్నారు. సీఎం చంద్రబాబు అప్రమత్తత, అనుభవంతో తుఫాను వల్ల ఆస్తి, ప్రాణనాష్టం జరగకుండా కాపాడారని ప్రశంసించారు. అలాగే నియోజవర్గంలో తుఫాను కారణంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని, పంట నష్టం వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను),ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,కె గంగవరం తాసిల్దార్ శ్రీరామ్, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్,కోటిపల్లి సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు,కర్రి చిట్టిబాబు,మత్స్యకార సొసైటీ అధ్యక్షులు ఓలేటి సుబ్రహ్మణ్యం, ఆయా గ్రామాల సర్పంచులు,పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు ఆర్థిక సాయం - నిత్యావసర వస్తువుల పంపిణీ

- ఆత్రేయపురం పునరావాస కేంద్రంలో ఎమ్మెల్యే బండారు సత్యానందం రావు పంపిణీ






**ఆత్రేయపురం, పెన్ పవర్ అక్టోబర్ 31:**మొంధా తుఫాన్ కారణంగా ఇళ్లను కోల్పోయి పునరావాస కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు ఆర్థిక సహాయం నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం ఈరోజు ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందంరావు, ప్రధాన అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సహాయాన్ని అందజేశారు.మొత్తం 16 మంది తుఫాన్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంగా ప్రతి కుటుంబానికి ఒకరు ఉంటే 1000, అంతకంటే ఎక్కువ కుటుంబ సభ్యులు ఉంటే 3000 చొప్పున నగదు సాయం చేశారు. అదనంగా, ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల కిట్‌లో 25 కిలోల బియ్యం, 1 కిలో కంది పప్పు, 1 కిలో పంచదార, 1 లీటర్ ఆయిల్, 1 కిలో బంగాళాదుంపలు, 1 కిలో ఉల్లిపాయలు అందజేశారు.

అదేవిధంగా, 76 మంది మత్యకార కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం, 1 కిలో కంది పప్పు, 1 కిలో పంచదార, 1 లీటర్ ఆయిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందం మాట్లాడుతూ ః

"మొందా తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబం పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉంది. పంట నష్టం గానీ, ఇల్లు కోల్పోవడం గానీ జరిగిన వారందరికీ సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలు త్వరలోనే సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి" అన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి. శ్రీకర్, వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట రాజు, గ్రామ సర్పంచ్ గెడ్డం సుధారాజు, తహశీల్దార్ టి. రాజేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం. భాను, గ్రామ రెవెన్యూ అధికారులు, రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

# చిర్రి చారిటబుల్ ట్రస్ట్ సహాయం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 31 :** పాకల గూడెం గ్రామానికి చెందిన తెల్లం స్వాతి అనే మహిళ భర్తను కోల్పోయి ,ముగ్గురు చిన్నారుల బాధ్యతలను మోస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి తెలుసుకుని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పందించారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిర్రి చారిటబుల్ ట్రస్ట్ నుండి తెల్లం స్వాతికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిర్రీ చారిటబుల్ ట్రస్టు పోలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు అనేక పేద కుటుంబాలకు, విద్యార్థులకు, రోగులకు, వృద్ధులకు అండగా నిలుస్తూ మానవత సేవలకు మారుపేరుగా మారిందని అన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఇబ్బందుల్లో ఉన్నవారిని తన సొంత కుటుంబ సభ్యుల ఆదరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు అందరికీ ఆదర్శం అని పలువురు ప్రశంసించారు.

# జీలుగుమిల్లిలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 31 :** దేశ సమైక్యతకు ప్రతికిగా నిలిచిన ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శమని ఎస్సై వి క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి జగదంబ సెంటర్ వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. దేశ సమైక్యత దేశ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి కేంద్ర హెూం శాఖ మంత్రిగా వల్లభాయ్ పటేల్ చొరవతో కొన్ని సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జగన్ నేతలకు అల్టిమేటం జారీ చేశారా



**విజయవాడ, అక్టోబరు 31, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ పార్టీనేతలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. ఎవరికి వారే నిర్ణయాలు ప్రకటించడం ఇప్పుడు పార్టీలోనే కాదు రాజకీయంగా కూడా చర్చనీయాంశమైంది. ప్రాంతీయ పార్టీ అంటే అధినేత ఆలోచనలను పసిగట్టి నేతలు మసులుకోవాల్సి ఉంటుంది. అయితే కొందరు నేతలు కట్టు తప్పుతున్నారని పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. జగన్ ఆలోచనల ప్రకారం నేతలు నడుచుకోవడం లేదనడానికి ఇటీవల జరిగిన అనేక ఘటనలు ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. జగన్ ఆంధ్రప్రదేశ్ కు దూరంగా ఉండటంతో పాటు నేతలతో తరచూ సమావేశాలు కాకపోవడం వల్లనే ఈ రకమైన ఇబ్బందులు పార్టీలో తలెత్తుతున్నాయన్నది వాస్తవం. అందుకే ఆయన కనిపించరట 2019 ఎన్నికలకు ముందు... 2019 ఎన్నికలకు ముందు.. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట వేదవాక్కుగా నడిచేది. ఏ నిర్ణయమైనా అంతసులువుగా బయటకు చెప్పే వారు కాదు. కేవలం సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రమే జగన్ తో మాట్లాడి వచ్చిన తర్వాత పార్టీ, ప్రభుత్వ ఆలోచనను ప్రజల ముందుంచేవారు. ఇక 2019 ఎన్నికల్లో పూర్తిగా జగన్ ఫొటోతోనే గెలిచామన్న భావనలో ఉన్న నేతలు పార్టీ నిర్ణయాలను తప్పుపట్టే సాహసం చేసేవారు కాదు. అందులో నిజం ఉందని చాలా మంది బహిరంగంగా అంగీకరించేందుకు కూడా మొహమాట పడేవారు కాదు. కాని ఎప్పుడైతే జగన్ అధికారానికి దూరమయ్యారో అప్పటి నుంచి అధినేతను కూడా లెక్క చేయని పరిస్థితి నేతల్లో కనిపించడం పార్టీ నాయకత్వంలో ఆందోళన కలిగిస్తుంది. అమరావతి రాజధాని విషయంలోనూ అదే జరిగింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులను జగన్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటించారు. గత ఎన్నికల్లో అదే నినాదంతో వెళ్లారు. కానీ ప్రజలు ఆదరించలేదు. అయితే ఓటమి తర్వాత అమరావతిని రాజధానిగానే ఉంచుతామని ఇప్పుడు చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ కూడా అమరావతి విషయంలో తమ పార్టీ నిర్ణయం తప్పేనని అంగీకరించడం చర్చ జరుగుతోంది. ఇక విశాఖకు గూగుల్ డేటా సెంటర్ విషయంలోనూ తొందరపడి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కానీ జగన్ మాత్రం గూగుల్ సెంటర్ ఏపీకి రావడం మంచిదేదని చెప్పారు. అలాగే ఇప్పుడు విపత్తుల సమయంలోనూ ఎలాంటి ప్రకటనలు ఎవరూ చేయవద్దని, జగన్ మాత్రమే ప్రకటిస్తారని పార్టీ నాయకత్వం నేతలకు అల్టిమేటం ఇచ్చినట్లు తెలిసింది. మరి నేతలు నాయకత్వం మాటలు విని మౌనంగా ఉంటారా? లేదా? అన్నది చూడాలి.

## అన్న బాటలోనే షర్మిల...



**విజయవాడ, అక్టోబరు 31, పెన్ పవర్:** ఏపీలో రాజకీయాలు చాలా విచిత్రంగా నడుస్తున్నాయి. ఒకవైపు అధికారంలో ఉన్న కూటమి ప్రతిదాన్నీ వీలైనంత ఎక్కువ ప్రచారం చేస్తూ అనుక్షణం ప్రజల నాలుకలపై ఉండడానికి ప్రయత్నిస్తుంటే మరువైపు ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఎక్కడో వెనకడుగు వేస్తున్నారు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. దానికి తగ్గట్టే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక సమయాల్లో ఏపీలో ఉండటం లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతుంటే ఇప్పుడాయన చెల్లెలు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా అదే బాటలో ఉంటున్నారు. రాజకీయాల్లో ఇది సరైన స్ట్రాటజీ కాదని నిపుణులు అంటున్నారు.2019 ఎన్నికలకు ముందు తాను "అమరావతిలోనే సొంత ఇల్లు కట్టుకున్నానని చంద్రబాబు ఆ సాహసం చేయడం లేదని" పదేపదే చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి 2024లో పార్టీ ఓడిపోయాక వీలైనంత ఎక్కువ సమయం బెంగుళూరులోనే ఉంటున్నారనే అభిప్రాయం సొంత పార్టీ నేతల నుంచే వ్యక్తం అవుతోంది. నేతలు ముఖ్యమైన విషయాలు ఆయనతో చర్చించాల్సిన అవసరం వచ్చినా లేక రాష్ట్రంలో ఏదైనా అవాంతరం వచ్చినా వెంటనే రియాక్ట్ అవ్వాల్సిన సమయాల్లో బెంగళూరులో ఉన్న జగన్మోహన్ రెడ్డి తాడేపల్లికి వచ్చే వరకు వాళ్లు వెయిట్ చేయాల్సి వస్తోంది. నిన్న మొన్నటి తుపాన్ సమయంలో కూడా అయన బెంగళూరులోనే ఉన్నారు. విజయవాడకు రావాల్సి ఉన్నా విమానాలు క్యాన్సిల్ కావడంతో ఆయన రాలేకపోయారు. దీన్ని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. దీనివల్ల జగన్మోహన్ రెడ్డి ప్రజలకు, పార్టీ నేతలకు అందుబాటులో ఉండటం లేదని అభిప్రాయం ఎక్కువగా ప్రచారం అవుతోంది.

రాజకీయంగా అన్నతో విభేధించి సొంత దారిలో వెళుతున్న షర్మిల నివాసం విషయంలో మాత్రం అన్న బాటలోనే వెళుతోందన్న అభిప్రాయం జనాల్లో ఉంది. నిజానికి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న ఆమెకు సొంత పార్టీ నుంచే చాలా విమర్శలు వస్తున్నాయి. పార్టీలో అసమ్మతిని సానుకూలం చేసుకోవాల్సిన అవసరం ఆమెకు ఉంది. తుపాను లాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారంలో ఉన్నా లేకపోయినా రాజకీయ పార్టీల అధినేతలు ప్రజలకు నేతలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు ఒక భరోసా ఉండడంతోపాటు

సమన్వయంతో పని చేసే అవకాశం ఉంటుంది. కానీ షర్మిల వీలైనంత ఎక్కువగా హైదరాబాదులో ఉండడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. విజయవాడ సమీపంలో ఇల్లు కొన్నారన్న ప్రచారం జరిగినా ఆమె ఇంతవరకు అక్కడకు వెళ్ళింది లేదు. ఆమె కుటుంబ వ్యవహారాల రీత్యా ఎక్కువగా విదేశాల్లో ఉన్న పిల్లల దగ్గరకు వెళుతున్నారు. మరోవైపు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా తన కుమారుడిని ప్రొజెక్ట్ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు ఎత్తుకున్న షర్మిల తాను ఆంధ్రప్రదేశ్‌లో ఉండాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. కానీ ఎందుకో మరి ఆమె ఇక్కడ నివాసం ఉండడం లేదు. ఇది రాజకీయంగా చాలా రాంగ్ స్ట్రేటజీ అని

విశ్లేషకులు చెప్తున్నారు. ఇలాంటి విషయాల్లో కూటమి చాలా వేగంగా దూసుకుపోతోంది. అది తుపాను అయినా వరదైనా ప్రచారంలో మాత్రం ఏ లోటూ రానీయదు. కొన్నిసార్లు ఈ ప్రచారం ఒక హద్దు దాటిందని, అతివృష్టి చేస్తున్నారని ట్రోల్స్ వస్తున్నా అనుక్షణం ప్రజల దృష్టిలో ఉండడానికి కూటమి ప్రయత్నిస్తోంది. ఈ ప్రచారంతో పోటీ పడడం మాట ఎలా ఉన్నా ముందు సొంత పార్టీ నేతలకు అందుబాటులో ఉండడానికి %హ% జగన్, షర్మిల లాంటి నేతలు స్థానికంగా ఎక్కువగా ఉండడానికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని అనువజ్ఞులు చెబుతున్నారు. కమ్యూనిస్టు నేతలు కూడా ఇప్పటికే వరద ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన పరిస్థితుల్లో దివంగత ముఖ్యమంత్రి పిల్లలు, రెండు వేరు వేరు పార్టీలకు అధినేతలు ఇలాంటి విషయాల్లో వెనుక పడడం రాంగ్ స్ట్రాటజీ అనే అభిప్రాయం చాలా మందిలో ఉన్న మాట వాస్తవం. మరి ఇప్పటికైనా జగన్, షర్మిల ఆ దిశగా ఆలోచిస్తారేమో చూడాలి.

# లోకేష్ పేరును వదలని సైబర్ చీటర్స్

**విజయవాడ, అక్టోబరు 31, పెన్ పవర్:**
సైబర్ నేరాల తీరు మారుతోంది. ఇప్పటివరకు సామాన్యులే టార్గెట్ అయ్యేవారు. ఇప్పుడు సెలబ్రిటీలను సైతం వదలడం లేదు. వీఐపీల పేర్లు, ఫోటోలు వాడుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. మొన్న మధ్యన రాయలసీమ జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యే ఒకరిని టార్గెట్ చేసి కోటి రూపాయలకు పైగా వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్ పేరుతో 57 లక్షల రూపాయలు కొల్లగొట్టేశారు. దీంతో రంగంలోకి దిగిన ఏపీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇది సంచలన అంశంగా మారింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.ఏపీకి చెందిన ఓ వ్యాపారికి.. మంత్రి నారా లోకేష్ ప్రొఫైల్ పిక్చర్ గా ఉన్న ఓ వాట్సప్ నుంచి సమాచారం వచ్చింది. కీలకమైన ప్రాజెక్టులకు డబ్బు అవసరం ఉందని చెప్పి.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ఫోన్ కాల్ చేసి అచ్చంగా మంత్రిగా మాట్లాడారు. అయితే అది నిజమేనని భావించిన సదరు వ్యాపారి పలు విడతల్లో 57 లక్షల రూపాయల వరకు అలా బెదిరించిన వ్యక్తులకు పంపించాడు. చివరకు ఇది మోసంగా భావించి ఏపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి ప్రధాన నిందితుడు రాజేష్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో హైదరాబాదులో సాయి శ్రీనాథ్, సుమంత్ అనే ఇద్దరు వ్యక్తులను హైదరాబాదులో అరెస్టు చేశారు. ఈ ఘటన వెనుక పెద్ద ముఠా హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా



ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలను టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.కొద్ది రోజుల కిందట ఖమ్మం జిల్లా టిడిపి నేతలను ఇలానే సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేరుతో వాట్సాప్ కాల్ చేశారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధికి నిధులు కావాలని.. అందుకు విరాళాలు అందించాలని కోరడంతో కొందరు నేతలు నగదు పంపించారు. అదే సమయంలో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ ఎన్నికల్లో బీఫారాలు కావాలంటే కొంత మొత్తం చెల్లించాలని కోరడంతో.. రెండోసారి కూడా సదరు నేతలు నగదు జమ చేశారు. అమరావతి వస్తే పార్టీ అధినేత చంద్రబాబుతో బీఫారాలు ఇప్పిస్తామని నమ్మబలికారు. విజయవాడలో వారి పేరుతో హొటళ్లు కూడా బుక్ చేశారు. దీంతో ఇది నిజమని నమ్మిన నేతలు విజయవాడ వెళ్లి హొటల్లో దిగారు. అయితే అక్కడ బిల్లు చెల్లించే క్రమంలో వివాదం జరిగింది. తాము సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డామని గుర్తించిన సదరు నేతలు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేశారు. బయటకు చెబితే పరువు పోతుందని భావించారు. ఇంకోవైపు రాయలసీమ జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యే ఒకరు హైదరాబాదులో ఇలానే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డారు. అయితే ఇప్పుడు మంత్రి నారా లోకేష్ పేరు చెప్పి సైబర్ నేరానికి పాల్పడడంతో పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందుకే కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# సత్యసాయి శత జయంతి వేడుకలు..

## ప్రభుత్వం నిర్వహిస్తే తప్పేంటి.. హైకోర్టు వార్నింగ్

**అనంతపురం, అక్టోబరు 31, పెన్ పవర్:**
పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. లౌకిక దేశంలో మతపరమైన వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై పటిషనర్ అభ్యంతరం తెలిపారు. అయితే సత్యసాయి ట్రస్ట్ చేసిన ప్రజా సేవలను పరిగణనలోకి తీసుకుని గౌరవించడంలో తప్పేముందని సూటిగా ప్రశ్నించింది. పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని లేదంటే ఖర్చులు విధిస్తూ.. వ్యాజ్యాన్ని కొట్టివేస్తామని వార్నింగ్ ఇచ్చింది
పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. నవంబరు 23న జరిగే ఈ వేడుకలకు హాజరు కావాలని.. ఇప్పటికే ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, మంత్రులకు.. శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆహ్వానాలు అందజేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ కూడా హాజరు కానున్నారు. అయితే ఈ ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంపై ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భారత హేతువాద సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని ఆపాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు. ప్రభుత్వ నిధులను ఇలా మతపరమైన కార్యక్రమాలకు మళ్లించడానికి వీలు లేదంటూ ఆ పిటిషన్‌లో అభ్యంతరం తెలిపారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు పటిషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది.సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్రప్రభుత్వం అధికారిక వేడుకగా నిర్వహిస్తే తప్పేముందని భారత హేతువాద సంఘాన్ని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. సత్యసాయి ట్రస్ట్ ద్వారా మూడు జిల్లాలకు తాగునీరు అందించారని.. ఈ విషయం రాష్ట్రానికి వచ్చిన కొత్తలో తన సహచరుల ద్వారా తనకు తెలిసిందని జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. అంతే కాకుండా ఆసుపత్రులు, విద్యాసంస్థలు సైతం స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారని పిటిషనర్‌కు ఈ సందర్భంగా హైకోర్టు గుర్తుచేసింది. ఇలాంటి విశిష్ట వ్యక్తులను గౌరవించడంలో తప్పేముందంటూ వెంకట సుబ్బయ్యను సూటిగా ప్రశ్నించింది. తాను దాఖలు చేసిన పిల్‌ను వెంకట సుబ్బయ్య వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. లేకుంటే ఖర్చులు విధించి పిల్ కొట్టేస్తామని వార్నింగ్ ఇచ్చింది. నిజంగా ప్రజా ప్రయోజనం ఉన్న వ్యాజ్యాలపై దృష్టి సారించాలని హితవు పలికింది.విచారణ సందర్భంగా భారత హేతువాద సంఘం తరపున వాదించిన న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్.. లౌకిక రాజ్యంలో మతపరమైన కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు వినియోగించడానికి వీలు లేదన్నారు. దీనికి ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్ ప్రణతి కౌంటర్ వాదనలు వినిపించారు. వివిధరకాలుగా ప్రజా సేవ చేసిన 22 మంది వ్యక్తుల జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కోర్టుకు నివేదించారు. సత్యసాయి నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో పలు సామాజిక సేవలు అందుతున్నాయని వెల్లడించారు. శ్రీసత్యసాయి సేవలను పరిగణనలోకి తీసుకొని జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.. సరైన అధ్యయనం చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఎలా జారీ చేస్తుందని పిటిషనర్‌ను ప్రశ్నించారు.

# పాత జిల్లాలోనే కలిపేయండి

**కర్నూలు, అక్టోబరు 31, పెన్ పవర్:**
ఏపీలో జిల్లాల పునర్విభజన వేళ డోన్ నియోజకవర్గ ప్రజలు తమను నంద్యాల నుంచి కర్నూలు జిల్లాలో కలపాలని కోరుతున్నారు. వైద్య, ఉపాధి అవసరాలకు కర్నూలు దగ్గరగా ఉండటమే దీనికి కారణం. గతంలోనూ కర్నూలు జిల్లాలోనే ఉన్న డోన్ వాసులు, ఈ మార్పు తమకు సౌకర్యంగా ఉంటుందని చెబుతున్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కూడా ఈ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు.ఏపీలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్విభజన, మండలాల పునర్విభజనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో డిమాండ్ తెరపైకి వచ్చింది. తమను నంద్యాల జిల్లా నుంచి తీసుకెళ్లి కర్నూలు జిల్లాలో కలిపేయాలని డోన్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. డోన్ నియోజకవర్గం నంద్యాల జిల్లాలో కలపడాన్ని అక్కడి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గతంలో డోన్ నియోజకవర్గం కర్నూలు జిల్లాలోనే ఉండేది. దీంతో డోన్ వాసులు చిన్న అనారోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర పరిస్థితులు ఎదురైనా కర్నూలులోని పెద్దాసుపత్రికి వెళ్లేవారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, నిరుద్యోగులు, కూలీలు కూడా ఉపాధి, ఉద్యోగాల కోసం కర్నూలుకు వెళ్లేవారు. అయితే గత ప్రభుత్వ హయాంలో నంద్యాల జిల్లాలోకి విలీనం అయింది. ఈ మార్పును వ్యతిరేకిస్తూ అప్పట్లోనే ప్రజలు అనేక విజ్ఞప్తులు చేశారు.డోన్ నియోజకవర్గ ప్రజలు తమ ప్రాంతాన్ని కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతున్నారు. 2 లక్షలకు పైగా ఓటర్లున్న ఈ నియోజకవర్గంలో, డోన్ పట్టణ, మండలాల నుంచి 90 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. చారిత్రాత్మకంగా, డోన్ ప్రాంతం నుంచి ఎన్నికైనవారు రాష్ట్ర, కేంద్ర మంత్రి పదవులు కూడా చేపట్టారు. ప్రస్తుతం, డోన్‌ను కర్నూలు జిల్లాలో కొనసాగించాలని కోరుతున్నారు. డోన్ నుంచి కర్నూలుకు హైవే మార్గంలో కేవలం 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.. 50 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. అయితే నంద్యాల జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 90 కిలోమీటర్లు ప్రయాణించి గంట నుంచి గంటన్నర సమయం పడుతుంది.డోన్ ప్రాంత ప్రజలు వైద్య అవసరాల కోసం, ఉపాధి అవకాశాల కోసం కర్నూలు దగ్గరగా ఉండటంతో అక్కడికే వెళ్లడం సౌకర్యంగా ఉందంటున్నారు. నంద్యాలకు కేవలం జిల్లా అధికారులతో పనులుంటేనే వెళు _న్నారట. ప్యాపిలి మండల ప్రజలు కూడా తమ ప్రాంతాన్ని కర్నూలు

జిల్లాలోనే ఉంచితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. డోన్, ప్యాపిలి ప్రాంతాల ప్రజల్లో 95 శాతం మందికి పైగా తమ ప్రాంతాలను కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతున్నారు.డోన్ ప్రజలు కోరుకున్నట్లుగానే కర్నూలు జిల్లాలో విలీనం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో కూడా హామీ ఇచ్చామని.. ఇప్పటికే జిల్లాల పునర్విభజనపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం, ముఖ్యమంత్రికి సైతం లేఖను అందజేశామని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ లోపు ఈ జిల్లాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నారు. మరి డోన్‌వాసుల రిక్వెస్ట్‌ను పరిగణలోకి తీసుకుంటారలో లేదో చూడాలి. మరి డోన్ ప్రజల రిక్వెస్ట్‌పై ప్రభుత్వం, కేబినెట్ సబ్ కమిటీ ఎలా స్పందిస్తుందో చూడాలి. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని డోన్‌వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదంలో మూడో వాహనం ప్రమేయం

**కర్నూలు అక్టోబరు 31, పెన్ పవర్:**
కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన స్లీపర్ బస్సు ప్రమాదంలో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. మొదట బస్సు వేగంగా వచ్చి బైక్ ని ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగిందని అనుకున్నారు. ఆ తర్వాత కింద పడిపోయిన బైక్ ని బస్సు ఢీకొని ఈడ్చుకుంటూ వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని నిర్ధారించుకున్నారు. ఇప్పుడు ఆ గ్యాప్ లో ఏం జరిగిందనే విషయాలు హైలైట్ అవుతున్నాయి. బైక్ కింద పడిన తర్వాత స్లీపర్ బస్సు ఆ బైక్ ని ఢీకొనే ముందు 14 వాహనాలు అదే రూట్ లో బైక్ ని దాటుకుని వెళ్లాయని పోలీసులు గుర్తించారు. ఈ 14 వాహనాల్లో ఓ బస్సు కూడా ఉంది. ఆ బస్సు బైక్ ని ఢీకొంది కానీ ప్రమాదం ఏమీ జరగలేదు. ఆ బస్సు ఢీకొనడం వల్ల బైక్ కాస్త పక్కకు జరిగింది. అది కూడా డివైడర్ నుంచి జరిగి రోడ్డు మధ్యలోకి వచ్చింది. ఆ తర్వాత స్లీపర్ బస్సు ఢీకొని దాన్ని ఈడ్చుకుని వెళ్లడం వల్ల ఘోరం జరిగిపోయింది. 19మంది సజీవ దహనం అయ్యారు. అదే జరగకపోయి ఉంటే..? కర్నూలు బస్సు ప్రమాదం జరిగిన తర్వాత అలా జరగకపోయి ఉంటే అనే కోణంలో చాలా ప్రశ్నలు, సమాధానాలు వినపడుతున్నాయి. అసలు ఆ బైక్ యాక్సిడెంట్ జరిగి డ్రైవర్ చనిపోకపోయి ఉంటే ఆ రోజు రాత్రి ఆ బైక్ అక్కడ పడి ఉండేది కాదు, అదే లేకపోతే స్లీపర్ బస్సు యధావిధిగా సాఫీగా వెళ్లిపోయేది. సో ప్రమాదం జరిగే ఛాన్సే లేదు. పోనీ బైక్ డివైడర్ ని ఢీకొని పడిపోయింది, డ్రైవర్ శివశంకర్ చనిపోయాడు. అతని స్నేహితుడు శశివశంకర్ శవాన్ని పక్కకు లాగేశాడు కానీ బైక్ ని పక్కకు తీయలేకపోయాడు. ఈలోగా వరుసగా వాహనాలు రావడంతో అతను భయపడి పారిపోయాడని తెలుస్తోంది. ఒకవేళ అతడు బైక్ ని కూడా పక్కకు లాగగలిగి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. అది కూడా తీసేద్దాం. స్లీపర్ బస్సు, బైక్ ని ఢీకొని లాక్కెళ్లే లోపల 14 వాహనాలు అటుగా వెళ్లాయి. అందులో ఏ ఒక్క వాహనం ఆగి చూసినా ఆ బైక్ ని ఎవరో ఒకరు పక్కకు తీసేవారు. అప్పుడు కూడా ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. ఇక చివరిగా ఆ బైక్ ని ఢీకొన్న మరో బస్సు ఈ ప్రమాదానికి అసలు కారణంగా తెలుస్తోంది. ఆ బస్సు ఢీకొనడం వల్లే బైక్ డివైడర్ పక్కనుంచి కాస్త జరిగి రోడ్డు మధ్యలోకి వచ్చింది. దీంతో స్లీపర్ బస్సు దాన్ని ఢీకొని ఘోర ప్రమాదానికి కారణం అయింది. 19మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. ఆ మూడో వాహనం.. స్లీపర్ బస్సు ఢీకొనడానికి ముందు ఆ బైక్ ని ఢీకొన్న వాహనం ఇప్పుడు హైలైట్ అవుతోంది. అది ఒక ఓమ్ని బస్సు. ఆ బస్సు నడిపిన డ్రైవర్ గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. బైక్ రోడ్డుకి అడ్డుగా పడి ఉంది, దాన్ని తన బస్సు తాకింది అని తెలిసిన వెంటనే కనీసం ఆ డ్రైవర్ పక్కన బస్సు

ఆపి దాని వద్దకు వెళ్లి ఉండాలి, లేదా వెనక వచ్చే వాహనాలను అప్రమత్తం చేసి ఉండాలి. అవేవీ జరగకపోవడం వల్ల ఈ ఘోరం జరిగిపోయింది. అంటే ఇక్కడ 19మంది ప్రయాణికులు చనిపోవడానికి కారణాలు అనేకం. ఇక్కడ నిర్లక్ష్యం ఒక్కరిదే అని చెప్పడానికి లేదు. అందరి నిర్లక్ష్యం కలగలిసి ఆ ప్రమాదానికి కారణం అయింది. చిట్టచివరిగా స్లీపర్ బస్సు డ్రైవర్ మంటలు చూసి పారిపోయాడే కానీ, ప్రయాణికుల్ని హెచ్చరించలేదు. అదే జరిగి ఉంటే కనీసం మరణాల సంఖ్య బాగా తగ్గి ఉండేది. అదృష్టం బాగుంటే అందరూ ప్రాణాలతో బయటపడేవారు. కానీ బస్సు డ్రైవర్ ఆ పని చేయలేదు. మంటలు చెలరేగగానే బస్సుని ఆపేసి భయంతో పరుగులు తీశాడు. కనీసం ఏ ఒక్కర్నీ అలర్ట్ చేయలేదని తెలుస్తోంది. ఇలా అందరి నిర్లక్ష్యం ఆ బస్సుని మంటల్లోకి నెట్టేసింది. 19మంది ప్రయాణికులు సజీవ దహణం కావడానికి కారణం అయింది

## వారితోనే అసలైన అగ్ని పరీక్ష: ఫైనల్లో సౌతాఫ్రికాతో ఢీ.. ఇండియాను భయపెడుతున్న ఇద్దరు సఫారీ ప్లేయర్స్!



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా, సౌతాఫ్రికా తలపడనున్నాయి. ఇప్పటివరకు ఒకసారి కూడా టైటిల్ గెలవని రెండు జట్లు తొలి టైటిల్ కోసం ఆరాటపడుతున్నాయి. ఇండియా ఇప్పటివరకు రెండుసార్లు ఫైనల్ కు వచ్చి ఓడిపోతే.. సౌతాఫ్రికా తొలిసారి వరల్డ్ కప్ ఫైనల్ కు చేరుకుంది. ఈ రెండు జట్లు తుది సమరానికి చేరుకోవడంతో మ్యాచ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రెండు జట్లు బలంగా ఉండడంతో విజేతను అంచనా వేయడం కష్టంగా మారుతుంది. ఆదివారం (నవంబర్ 2) ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో ఫైనల్ జరగనుంది. సౌతాఫ్రికా జట్టులో ఇద్దరు మ్యాచ్ విన్నర్లను ఆపకపోతే ఇండియా ఫైనల్లో గెలవడం కష్టం. వారిలో ఒకరు కెప్టెన్ లారా వోల్వార్ట్ కాగా మరొకరు ఆల్ రౌండర్ మారిజాన్ కాప్. వోల్వార్ట్ ఇంగ్లాండ్ పై జరిగిన సెమీ ఫైనల్లో భారీ సెంచరీతో విరుచుకుపడింది. బుధవారం (అక్టోబర్ 29) గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ సెమీస్ పోరులో వోల్వార్ట్ నెక్స్ట్ లెవల్ ఇన్నింగ్స్ ఆడుతూ 169 పరుగులు చేసి మారథాన్ ఇన్నింగ్స్ ఆడింది. ఒక్కసారి క్రీజ్ లో కుదురుకుంటే ఈ సఫారీ కెప్టెన్ ను ఆపడం కష్టం. ఫైనల్లో టీమిండియా వోల్వార్ట్ ను ఆపకపోతే విజయం కష్టమవుతోంది.

**మారిజాన్ కాప్ ఆల్ రౌండ్ షో :**

సౌతాఫ్రికా ఆల్ రౌండర్ మారిజాన్ కాప్ సూపర్ ప్రస్తుతం సూపర్ ఫామ్ లో ఉంది. అటు కొత్త బంతితో బౌలింగ్ చేసే కప్.. మిడిల్ ఓవర్స్ లో కీలక ఇన్నింగ్స్ ఆడుతూ జట్టును నిలబెడుతుంది. నిలకడగా ఆడుతూ తన అనుభవాన్ని చూపిస్తుంది. ఈ టోర్నీలో టాప్ ఫామ్ లో ఉన్న కప్ టీమిండియాకు అగ్ని పరీక్షగా మారనుంది. బ్యాటింగ్ లో నిలబడితే భారీ ఇన్నింగ్స్ లు ఆడగలదు. బౌలింగ్ లో తన స్వింగ్ తో వణికించగలదు. సెమీస్ లో కప్ అద్భుత ప్రదర్శన చేసింది. మొదట బ్యాటింగ్ లో 42 పరుగులు చేసిన ఈ సఫారీ ఆల్ రౌండర్.. ఆ తర్వాత బౌలింగ్ లో ఏకంగా 5 వికెట్లు పడగొట్టి మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేసింది.

## ఇండియా వరల్డ్ కప్ గెలిస్తే.. జెమీమాతో కలిసి పాట పాడతా: సునీల్ గవాస్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:** స్వదేశంలో జరుగుతోన్న ఉమెన్స్ వరల్డ్ కప్?లో అతిథ్య ఇండియా ఫైనల్?కు దూసుకెళ్లింది. సెమీస్?లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో చిత్తు చేసి సగర్వంగా భారత్ ఫైనల్?కు చేరుకుంది. ఇండియా ఫైనల్?కు వెళ్లిందంటే కారణం జెమీమా రోడ్రిగ్స్. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. కళ్లముందు కొండంత లక్ష్యం.. మరోవైపు ఓపెనర్లు త్వరగా ఔట్ అయ్యారు.. ఈ దశలో క్రీజులోకి వచ్చిన జెమీమా అసాధారణ పోరాట పటిమ కనబర్చింది. మహిళల క్రికెట్లోనే బలమైన బౌలింగ్ లైనప్ కలిగిన ఆస్ట్రేలియాపై చివరి వరకు క్రీజులో నిలబడి వీరోచిత సెంచరీ చేసింది. జెమీమా చిరస్మరణీయ ఇన్సింగ్స్?తో ఇండియా ఫైనల్? పోరుకు దూసుకెళ్లింది. ఓపిక లేకున్నా జట్టు విజయం కోసం శరీరంలోని బలాన్నంతా కూడగట్టుకుని చివరి వరకు క్రీజులో నిలబడి ఇండియాకు అపూర్వ విజయం అందించిన జెమీమాపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ క్రమంలోనే టీమిండిమా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ జెమీమాపై పొగడ్తలు కురిపించారు. ఆస్ట్రేలియా వంటి బలమైన ప్రత్యర్థిపై జెమీమా ఇన్సింగ్స్ అద్భుతమని కొనియాడారు. తీవ్ర ఒత్తిడిలో జెమీమా చూపించిన పోరాటం అసాధారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా సునీల్ గవాస్కర్ ఒక వాగ్దానం చేశారు. ఉమెన్స్ వరల్డ్ కప్ టైటిల్ ఇండియా గెలిస్తే.. జెమీమా రోడ్రిగ్స్?తో కలిసి ఒక పాట పాడుతానని చెప్పారు. ఆమె గిటార్ వాయిస్తుంటే తాను పాట పాడుతానని అన్నారు. జెమీమాకు ఇష్టం ఉంటనే ఈ పని చేస్తానన్నారు. గతంలో ఓసారి బీసీసీఐ అవార్డుల కార్యక్రమం సందర్భంగా తాము ఇలా చేశామని గవాస్కర్ గుర్తు చేశారు. జెమీమా గిటార్ వాయిస్తుంటే.. తాను పాడానని వివరించారు. టీమిండియా వరల్డ్ కప్ గెలిస్తే.. మరోసారి ఆ సీన్ రిపీట్ చేయాలనుకుంటున్నానని గవాస్కర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆస్ట్రేలియాను చేజేతులా ఓడించిన కెప్టెన్.. ఇండియాకు వచ్చిన స్టార్క్‌కు చేదు జ్ఞాపకం



**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా అద్భుతంగా ఆడినప్పటికీ టీమిండియాపై ఓటమి తప్పలేదు. మొదటి బ్యాటింగ్ చేసి 338 పరుగుల భారీ స్కోర్ చేసి భారత జట్టుకు ఛాలెంజ్ విసిరింది. ఆ తర్వాత ఓపెనర్లను త్వరగా ఔట్ చేసి మ్యాచ్ పై పట్టు బిగించారు. ఇక ఆసీస్ విజయానికి తిరుగు లేదనుకుంటున్న సమయంలో టీమిండియా ప్లేయర్స్ జెమీమా రోడ్రిగ్స్, హర్మన్ ప్రీత్ కౌర్ భారీ భాగస్వామ్యంతో జట్టును నిలబెట్టారు. కౌర్, జెమీమా మూడో వికెట్ కు 167 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించి విజయానికి బాటలు వేశారు. వీరిద్దరి భాగస్వామ్యంతో ఆస్ట్రేలియా వెనకడుగు వేసింది. వాస్తవానికి ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా వచ్చిన అవకాశాలను జారవిడిచింది. ముఖ్యంగా ఆసీస్ కెప్టెన్ అలిస్సా హీలీ జట్టు ఓటమికి కారణమైంది. అందివచ్చిన రెండు ఈజీ ఛాన్స్ లను జారవిడిచింది. మొదట హర్మన్ ప్రీత్ కౌర్ ఈజీ స్టంపింగ్ ను మిస్ చేసిన హీలే.. ఆ తర్వాత జెమీమా ఇచ్చిన సులువైన క్యాచ్ ను జారవిడిచింది. ఆ సమయానికి రోడ్రిగ్స్ 82 పరుగులు వద్ద బ్యాటింగ్ చేస్తుంది. ఇండియా స్కోర్ 206. ఈ సమయంలో జెమీమా ఔటై ఉంటే మ్యాచ్ లో ఆస్ట్రేలియా పట్టు సాధించేది. హీలే తన చెత్త ఫీల్డింగ్ తో పాటు కెప్టెన్సీలోనూ విఫలమైంది. అంతేకాదు బ్యాటింగ్ లోనూ 15 బంతుల్లో 5 పరుగులే చేసి విఫలమైంది. ఇలా అన్ని విభాగాల్లో ఈ ఆసీస్ సారధి విఫలమై జట్టు విజయానికి కారణమైంది. హీలే కోసం ఇండియాకు వచ్చిన మిచెల్ స్టార్క్ తన భార్య ప్రదర్శనతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఆస్ట్రేలియా నుంచి మ్యాచ్ చేజారుతున్న సమయంలో విచారం వ్యక్తం చేశాడు. హీలే ఎక్కడ మ్యాచ్ ఆడిన స్టార్క్ చూడడానికి వెళ్తాడు. తన భార్య కోసం ఆస్ట్రేలియా నుంచి ఇండియాకు వెళ్లిన స్టార్క్ కు ఈ మ్యాచ్ చేదు జ్ఞాపకంగా మిగిలింది. ఇదిలా ఉంటే ఈ వరల్డ్ కప్ తనకు చివరి టోర్నీ అని ఆస్ట్రేలియా కెప్టెన్ కన్ఫర్మ్ చేసింది. లీగ్ దశలో వరుస సెంచరీలతో హోరెత్తించిన హీలే.. నాకౌట్ లో మాత్రం ఒత్తిడిలో చేతులెత్తేసింది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. మహిళల వరల్డ్ కప్ లో టీమిండియా అద్భుతం చేసింది. ఆస్ట్రేలియా విధించిన 339 పరుగుల అసాధారణ లక్ష్యాన్ని ఛేజ్ చేసి ఫైనల్ కు దూసుకెళ్లింది. గురువారం (అక్టోబర్ 30) నవీ ముంబై వేదికగా డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో ముగిసిన మ్యాచ్ లో 5 వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. జెమీమా రోడ్రిగ్స్ (127) వీరోచిత సెంచరీతో చివరి వరకు క్రీజ్ లో ఉండి టీమిండియాకు విజయాన్ని అందించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 89 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 48.3 ఓవర్లలో 338 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో ఇండియా 48.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 341 పరుగులు చేసి గెలిచింది.



ఎర్ర చీరలో నువేక్ష అతిలోక సుందరి

## చియాన్ విక్రమ్.. మరో రిస్క్ తీసుకుంటున్నాడా?

అపరిచితుడు, శివపుత్రుడు.. ఈ పేర్లు వినగానే తెలుగు ఆడియెన్స్‌కు గుర్తొచ్చేది చియాన్ విక్రమ్. క్యారెక్టర్ కోసం ప్రాణం పెట్టే నటుల్లో ఆయన ఫస్ట్ ప్లేస్ లో ఉంటారు. ఆ డెడికేషన్, ఆ మేకోవర్స్ ఇండియాలోనే చాలా తక్కువ మంది హీరోలు చేస్తూంటారు. అందుకే, విక్రమ్ సినిమా వస్తుందంటే, అది రొటీన్‌గా ఉండదని, ఏదో ఒక కొత్త పాయింట్‌తో వస్తుందని జనాలు నమ్ముతారు. కానీ, ఆ నమ్మకాన్ని నిలబెట్టే రేంజ్ సక్సెస్ విక్రమ్ చూసి చాలా కాలమైంది. ముఖ్యంగా అపరిచితుడు తర్వాత, తెలుగులో ఆ సినిమా క్రియేట్ చేసిన ఇంపాక్ట్‌ను మళ్లీ రీ క్రియేట్ చేయలేకపోయారు. మధ్యలో ఐ, కోబ్రా, మహాన్ లాంటి ఎన్నో ప్రయత్నాలు చేసినా, ఆ ల్యాండ్‌మార్క్ హిట్ మాత్రం పడలేదు. పొన్నియిన్ సెల్వన్ పెద్ద హిట్ అయినా, అది మణిరత్నం మార్క్ మల్టీ స్టారర్ గా నిలిచింది. సోలోగా విక్రమ్ విశ్వరూపం చూసి చాలా ఏళ్లయింది. ఈ మధ్య తంగలాన్, వీర ధీర శూరన్ లాంటి సినిమాలతో ఫ్యాన్స్‌ను పలకరించినా అవేమి బాక్సాఫీస్ వద్ద పెద్దగా మ్యాజిక్ చేసింది లేదు. ఇక ఆడియెన్స్ అతని నుంచి కోరుకుంటున్న ల్యాండ్ మార్క్ సినిమా అయితే ఇంతవరకు సెట్ కాలేదు. సాధారణంగా ఇలాంటి టైమ్‌లో, ఒక స్టార్ హీరో సాలిడ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలంటే, పేరున్న పెద్ద డైరెక్టర్‌తో, ఒక సేఫ్ ప్రాజెక్ట్‌తో వస్తాడు. కానీ, విక్రమ్ అలా ఆలోచించడం లేదు. ఆశ్చర్యకరంగా, చియాన్ 63 కోసం విక్రమ్ ఒక కొత్త డైరెక్టర్‌ను నమ్ముకున్నాడు. చాలా కాలం తర్వాత, విక్రమ్ ఒక డెబ్యూ డైరెక్టర్‌తో సినిమా చేస్తుండటం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్. ఇంత పెద్ద రిస్క్ ఎందుకు తీసుకుంటున్నాడు? అంటే, ఒకే ఒక్క సమాధానం వినిపిస్తోంది.. ఆ కొత్త డైరెక్టర్ చెప్పిన స్క్రిప్ట్ విక్రమ్‌కు అంత బాగా నచ్చిందట. ఈ ఒక్క మూవ్ చాలు విక్రమ్ మెంటాలిటీ అర్థం చేసుకోవడానికి. ఆయనకు కావాల్సింది సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కాదు, ఒక సాలిడ్ స్క్రిప్ట్. ఆయనకు కావాల్సింది సేఫ్ గేమ్ కాదు, నటుడిగా ఛాలెంజ్ చేసే ఒక కొత్త రోల్.

శివపుత్రుడు టైమ్‌లో ఆయన ఆకలి ఎలా ఉండేదో, ఇన్నేళ్ల తర్వాత, ఇన్ని ఫ్లాపుల తర్వాత కూడా ఆయన ఆకలి తగ్గలేదని అర్థమవుతుంది. ఈ రిస్క్ వర్కవుట్ అవ్వొచ్చు, అవ్వకపోవచ్చు. కానీ, విక్రమ్ మాత్రం తనను తాను కొత్తగా ఆవిష్కరించుకోవడం ఆపడం లేదు. ఆ డెబ్యూ డైరెక్టర్ కనుక ఆ స్క్రిప్ట్‌ను పర్ఫెక్ట్‌గా డీల్ చేస్తే, తెలుగు ఆడియెన్స్ ఎప్పటినుంచో మిస్ అవుతున్న ఆ పాత అపరిచితుడుని మళ్లీ చూడొచ్చు.



హెబ్బా పటేల్ స్టైల్ అన్ని హైపెలకు విలువైనది



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com